# వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 3, నవంబర్ 2023 | 16 పేజీలు


## గెలిపిస్తే సేవకునిగా పనిచేస్తా...!

**వీధి వ్యాపారులంతా ఆర్థికంగా ఎదగాలి**
**చిరు వ్యాపారులకు అండగా దాస్యం వినయ్ భాస్కర్**



*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:* హనుమకొండలోని చిరు వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో అశోక జంక్షన్ నుండి బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యా లయం వరకు చిరు వ్యాపారులంతా కలిసి భారీ...

2లో..

# దొరల తెలంగాణకు ప్రజల తెలంగాణకు మధ్య ఎన్నికలు

- కేసిఆర్ దోచుకున్న సోమ్మును మహిళల ఖాతాలో వేయిస్తాం
- తెలంగాణలో లక్షల కోట్ల ప్రజా సోమ్ము దోపిడికి జరిగింది
- బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే తెలంగాణలో ఎన్నికల పోటీ..
- మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించిన కాంగ్రెస్ అగ్రనేత రాహూల్ గాంధీ
- రాష్ట్రంలో ఏర్పడబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే...
- కాళేశ్వరం ప్రాజెక్టు కేసిఆర్ కుటుంబానికి ఏటిఎంలా మారింది..!



16వ పేజీలో..

## అంబట్‌పల్లిలో కాంగ్రెస్ మహిళా సదస్సు విజయవంతం

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

తెలంగాణ రాష్ట్రంలో దొరల తెలంగాణకు ప్రజల తెలంగాణకు మధ్య ఎన్నికలు నడుస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహూల్ గాంధీ అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లిలో ఏర్పాటు చేసిన మహిళా సదస్సుకు కాంగ్రెస్ అగ్రనేత రాహూల్‌గాంధీ హాజరయ్యారు. ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో అంబట్‌పల్లి గ్రామంలో రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ ఠాక్రే, భట్టి విక్ర మార్కతో




# కారు 'మబ్బులు' కమ్మేస్తున్నాయి

2లో...

కాంగ్రెస్ పార్టీలో కలెక్షన్ల వ్యవహారం ఆపార్టీని కకావికలం చేస్తోంది.ఎన్నికల వేళ మళ్ళీ నిస్వార్థంగా ఓటును అడిగే హక్కును కాంగ్రెస్ అభ్యర్థి కోల్పోయారనే చర్చలు జోరుగానే సాగుతున్నాయి.మరోసారి గెలిచే అవకాశాన్ని హస్తంపార్టీ స్వయంకృతాపరాదంతో చేజేతులా చేజార్చుకునే పరిస్థితిని తెచ్చేసుకుంది. ప్రతిపక్షంలో ఉండీ ప్రజలసొమ్ముల తిన్నారనే పాపాన్ని చివరిక్షణాల్లో మూటగట్టుకున్న నేతలు ప్రస్తుతం ఎన్నికల ప్రచారానికి వెలితే ఎదెరైయ్యే పరాభవాన్ని తలుచుకొని ఆందోళన చెందుతున్నారనేది జనమెరిగిన సత్యం...

- కాంగ్రెస్ చుట్టూ బిగుస్తున్న ఉచ్చు
- వివాదమంతా దళితబంధు చుట్టూ లక్షల్లో కలెక్షన్స్, ఎలక్షన్స్‌లో ఎఫెక్ట్
- ఓటు కోసం వెళితే చేటు తప్పదేమో... కాంగ్రెస్ కార్యకర్తల్లో టెన్షన్
- ప్రజల్లో వ్యతిరేకత, మావోల నుండి హెచ్చరిక
- దళితుల సొమ్ముతిన్న పాపం.. కాంగ్రెస్ పార్టీకి కానుందా శాపం..
- ప్రలోబాలు పెట్టినా పార్టీ మారలేదట..
- ప్రజల సొమ్ములు తినడమే వారి బ్రాండట

**ప్రభాతవార్త ప్రతినిధి ములుగు:** అటు భద్రాద్రి కొత్తగూడెం ఇటు ములుగుజిల్లాలో మమేకమై ఉన్న భద్రాచలం నియోజక వర్గంలో సిట్టింగ్‌ఎంఎల్ఏకు చుక్కెదురైయ్యే పరిస్థితులు కనిపి స్తున్నాయి. స్థిర మైన, సాంప్రదాయక ఓటుబ్యాంకు ఉన్న ఈనియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ గెలుపు రేసులో ముందేఉంటోంది. అక్రమంలోనే గత ఎన్నికల్లో ములుగుజిల్లాకు చెందిన అభ్యర్థిని తెచ్చి ఎన్నికలకు కొద్ది రోజులముందే ప్రకటించి ఇక్కడనుండి పోటీకి దింపితే ప్రజలు ఆదరించారు. మంచోడు అనే ముసుగుతో ఇక్కడకు వచ్చిన స్థానికేతర అభ్యర్థిని భద్రాద్రి ప్రజలు అక్కున చేర్చు కున్నారు. అయితే గెలిచాక మంచిన ముంచేసిన నేతలు కనీసం ప్రధాన ప్రతిపక్ష పాత్రను సైతం పోషించలేదనే అపవాదును ఎదుర్కొ న్నారు. నియోజకవర్గంలో అధికారపార్టీని కాదని ప్రతిపక్షమైనా, స్థానికేతరుడైనా ఓటువేసి ఎంఎల్ఏని చేస్తే వారు ప్రజలకే పోటుపొడిచే పనిలో పడిపోయారు. గెలిచాక కనీసం ప్రజలను కలిసే

## అందరి చూపు హస్తం వైపే...?


# ఓరుగల్లులో రాలుతున్న.... గులాబి రేకులు

**వర్ధన్నపేట, వరంగల్ పశ్చిమ, పరకాలలో అధికార పార్టీకి షాకులిస్తున్న ముఖ్య నేతలు**

9లో..

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

నాటి తెలంగాణ ఉద్యమంలో 2014, 18 రెండు పర్యాయాలు జరిగిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోరుగల్లు అయిన ఓరుగల్లు పార్టీ అధినేత సీఎం కేసిఆర్‌కు గులాభికి పార్టీకి గుండెకాయల ఉన్న విషయం విధీతమే. కాగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అధికార పార్టీపై పెరుగుతున్న ప్రజా వ్యతిరేకతతో పాటు తెలంగాణ రాష్ట్రం ఇచ్చి రెండు పర్యాయాలు ఇటు తెలంగాణ అటు ఆంధ్రలో ఘోర పరాజయాన్నిచవిచూసిన కాంగ్రెస్ పార్టీకి గ్రౌండ్ లెవల్‌లో ఒక్కసారిగా గ్రాఫ్ పెరగడంతో గులాభి ద్వితీయ శ్రేణి ముఖ్యనేతలంత గులాబి పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారు.



# రాష్ట్రంలో స్వచ్ఛమైన పాలన.. అందిస్తాం

8లో..

- పేదల కడుపులు కొడుతున్న బిఆర్ఎస్
- ఇచ్చిన హామీలు గాలికొదిలిన కెసిఆర్
- కాంగ్రెస్‌కు ఓటేస్తే బిఆర్ఎస్‌కు ఓటేసినట్లే
- బిజెపి రాష్ట్ర నాయకుడు ఈటెల రాజేందర్
- గూడూరులో బిజెపి ప్రజా ఆశీర్వాద సభ



# గెలిపిస్తే సేవకునిగా పనిచేస్తా...!

**మొదటి పేజీ తరువాయి :**

భారీ ర్యాలీని నిర్వ హించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా ఆటో డ్రైవర్ల నుండి మొదలుకొని అకాడమీషన్ వరకు అందరూ ఉంటారని విరే కాకుండా వీధి వ్యాపారులు కూడా అధికంగా ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు.సమైక్య రాష్ట్రంలో చిరు వ్యాపారులు వ్యాపారాలు చేస్తుంటే వారికి ట్రాఫిక్ మరియు మున్సిపాలిటీ ద్వారా అనేక అభ్యంతరాలు వ్యక్తమై వారి యొక్క వ్యాపారాన్ని దెబ్బతీసే విధంగా ఉండేది అన్నారు.కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాట్ల తర్వాత చిరు వ్యాపారులకు అండగా ట్రాఫిక్ మరియు మున్సిపాలిటీ అధికారుల ద్వారా ఎటువంటి



ఇబ్బందులు లేకుండా చూస్తున్నా న్నారు. వ్యాపారులంతా కలిసి నీతిగా నిబద్ధతతో పని చేయాలని ఆర్థికంగా ఎదిగినప్పుడే నాకు సంతోషమని అన్నారు. కాజీపేట నుండి హనుమకొండ వరకు 6000 మంది చిరు వ్యాపారులు ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు. వారికి ఏ కష్టం వచ్చినా వారికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ భరోసా నిచ్చారు. మీరు ఈ ఎలక్షన్‌లో ఒక్కొక్కరు వినయ్ భాస్కర్, కేసీఆర్ లాగా ప్రచారం చేసి గెలిపించా లని కోరారు.ఈ కార్యక్ర మంలో ఖాసీం సభాధ్యక్షత వహించగా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, మైనారిటీ నాయకులు ఖుద్దుస్, చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు సత్తార్, ప్రధాన కార్యదర్శి ఇస్మాయిల్, నాయకులు హరిచంద్రు, రాహుల్, సర్వర్, వెంకన్నతో పాటు పాల్గొన్నారు.

# కారు'మబ్బులు' కమ్మేస్తున్నాయి

**మొదటి పేజీ తరువాయి :**

స్కాములు మాత్రం చేసేసారు.ప్రస్తుతం ఆస్కామే వారిని పామైకాటేసే పరిస్థితి వచ్చేసింది.

**పాపం దళితుల సొమ్ములే తినేసారు**

ప్రతిపక్షమైనా అధికారపక్షాన్ని సైతం కాదని పట్టం కట్టినా కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలువలేకపోయిందనే భావన నియోజక వర్గవ్యాప్తంగా ఉంది.మొదట్లో కొద్దికాలం వరకూ గెలిచాక ప్రజలను మరిచారనే ఆరోపణలు మాత్రమే కాంగ్రెస్ నేతలపైన ఉండేవి.ఎంఎల్ఏ ప్రజల్లోకి రావడంలేదనే విమర్శలు మాత్రమే వినిపించేవి.ప్రభుత్వ పథకాలను అర్హులకు అందేలా ప్రతిపక్షంగా పోరాటంచేయడంలేదనే నిరసనలు వ్యక్తమైయ్యేవి.కానీ ప్రతిపక్షంలో ఉండి ప్రజలతరుపున ఉండాల్సిన కాంగ్రెస్‌నేతలు ప్రభుత్వ పథకాలనే అడ్డంపెట్టుకొని కోట్లలో వసూళ్ళు చేసారనే అవినీతి ఆరోపణలు ఎదుర్కోవడం విశేషం.కలెక్షన్లకు కేరాఫ్ కాంగ్రెస్ అనేలా భద్రాచలం నియోజకవర్గంలో ఘనతను సంపాదించుకున్న హస్తంపార్టీ ప్రస్తుతం ఎన్నికల్లో ఓట్లను అడిగేందుకు వెళ్ళే క్రమంలో దళితుల నుండి అడుగడుగునా ఎదురైయ్యే వ్యతిరేకతను ఎలా ఎదుర్కోవాలో అనే అంతర్మథనంలో ఉంది. వెళ్లిన ప్రతిచోటా దళితులనుండి ఎదురైయ్యే వ్యతిరేకత ప్రచారంలోకి వస్తే అది రాష్ట్రస్థాయిలో పార్టీకి చెడ్డపేరు తెచ్చేఅవకాశం ఉందనే ఆలోచన సామాన్య కాంగ్రెస్ కార్యకర్తల్లో నెలకొంది. భద్రాచలం నియోజక వర్గం వ్యాప్తంగా దళితబంధు పేరుతో కాంగ్రెస్‌పార్టీలోని అవినీతి నేతలు (కొందరుమాత్రమే) లబ్ధిపొందిన మాట జగమెరిగిన సత్యం.ఈ విషయంలో కాంగ్రెస్‌పార్టీ తప్పించుకునే పరిస్థితి లేదు.నియోజకవర్గం వ్యాప్తంగా కోట్లల్లో వసూళ్ళు చేసారని ఆ వసూళ్లలో మంచితనం అనేముసుగులో వచ్చిన వ్యక్తులనుండి మండలస్థాయిలోని ముఖ్యనేతల వరకూ ప్రమేయం ఉందనే విషయం బాగా ప్రచారానికి నోచుకుంది.అయితే దళితబంధు రాకముందే లబ్ధిదారులనుండి ముందుగానే లక్షల్లో వసూళ్ళ తంతు యుద్ధప్రాతిపదికన సాగింది.తీరా ఆపథకం తమదరికి చేరకముందే ఎన్నికల వచ్చేయడంతో సొమ్ములు ఇచ్చిన లబ్ధిదారుల్లో ఆందోళన మొదలైంది.దీంతో బాధితులు తమ సొమ్ముల కోసం రోడ్డెక్కే పనిలో పడ్డారు. ఎన్నికల ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నేతలను నిలదీసి తమ సొమ్ములు తీసుకునే ప్రయత్నాలు చేయాలనే నిర్ణయంతో ఉన్నారట. ఇప్పటికే కొందరు బాధితులు నేరుగా మీడియా ముందుకు వచ్చిన పరిస్థితి ఉంది.దీంతో కాంగ్రెస్ అభిమానులు (కాంగ్రెస్‌లో అవినీతివరులు మినహా) తలలు పట్టుకుంటున్నారు.

**మావోల లేఖతో దెబ్బమీదదెబ్బ...**

ఎన్నికల వేళ కాంగ్రెస్‌పార్టీకి ఎదురుదెబ్బలు తగులుతున్నాయి.నియోజక వర్గంలో కొద్దోగొప్పో కాంగ్రెస్‌పార్టీ బలంగా ఉన్న మండలం ఏదంటే అది వెంకటాపురం మండలం అని చెప్పొచ్చు.ఇక్కడ కాంగ్రెస్ నేతల పార్టీ ఓటుబ్యాంకును కాపాడుకుంటూ అధికారపార్టీకి దీటుగా రాజకీయాలు చేస్తున్న పరిస్థితి ఉండేది. అయితే వెంకటాపురం మండలంలో కాంగ్రెస్ పార్టీకి సాంప్రదాయకమైన ఓటు బ్యాంకు ఉండటమే కాకుండా ఇక్కడ అధికారపార్టీకి చెందిన కొందరు నేతలపట్ల ప్రజల్లో ఉన్న వ్యతిరేకత ఆపార్టీకి అనుకూలంగా ఉండేది.అయితే పార్టీకి ఏదో శాపం శని పట్టినట్లుగానే ప్రజల్లో ఎవరికైతే వ్యతిరేకత ఉందో ఆనేతలే కాంగ్రెస్ కండువాలు కప్పు కోవడంతో మండలంలో రాజకీయ సమీ కరణాలు మారుతున్నాయి.ఇటీవలె బిఆర్ఎస్‌పార్టీనుండి కొందరు నాయకులు కాంగ్రెస్‌లో చేరిన నేప థ్యంలో హస్తంపార్టీలోనే నిక్కచ్చిగా నిర్మొహ మాటంగా ఉండే నేతలు అసంతృప్తిని వ్యక్తపర్చారు.వారిచేరికవల్ల లాభంకన్నా నష్టమే ఎక్కువగా ఉంటోందని గతంలో వారు బిఆర్ఎస్‌లో ఉండటంవల్లే కాంగ్రెస్‌కు క్రేజ్ వచ్చిందని ఇప్పుడు వారిని పక్కన పెట్టుకొంటే పార్టీకి ఎదురు దెబ్బలు తగులుతాయనే అభిప్రాయాలు వ్యక్తమై య్యాయి.వారు అనుకున్నట్లుగానే పార్టీకి నష్టంవాటిల్లే లేఖ మావోల నుండి విడుదల కావడం కాంగ్రెస్ శ్రేణుల్లో ఆందోళన కలిగిస్తోంది. బిఆర్ఎస్ నుండి ఇటీవలె కాంగ్రెస్‌లోకి వచ్చిన ఒ కుటుంబానికి చెందిన యువనేతపై మావో యిస్టుల లేఖ పంపడం భద్రాచలం నియోజ కవర్గం లోతీవ్ర చర్చకు దారితీస్తోంది. పంచాయితీలు సెటిల్‌మెంట్ల పేరుతో యువనేత చేస్తున్న ఆగడాలు,పోలీసుల అండ దండలు ఉన్నాయనే ధీమాతో ఇదేమి న్యాయంఅని ప్రశ్నించే వారిని వేదింపులకు గురిచేయడంతో పాటు స్వలాభం కోసం భావివాదాలు సృష్టిస్తున్నాడని అలాంటి వ్యక్తికి సహకరించినా తిరిగినా ప్రజలచేతుల్లో శిక్ష ఉంటోం దంటూ లేఖలో పేర్కొన్నారు.దీంతో వెంకటా పురం మండలంలో కాంగ్రెస్‌లో బిన్నమైన అభి ప్రాయాలు వ్యక్తంఅవు తున్నాయి.ఓవైపు దళిత బంధు పేరుతో వస్తోన్న వివత్తును ఎదుర్కొని ఎలా ప్రచారంచేయాలో తెలియక సతమతం అవుతున్న నేతలకు మావోల హెచ్చరికలు ఆందోళన కలిగిస్తున్నాయి. దళితబంధు వసూళ్ళు,బిఆర్ఎస్ నేతల చేరిక పార్టీకి శాపంగానే మారతాయని,దళితుల నిరసనల నుండి ఎలా తప్పించు కోవాలనే ఆందో ళనల నేపధ్యంలో భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం రాష్ట్రంలోనే ప్రత్యేకతను సంత రింపుకునే అవకాశాలు ఉన్నాయనేది యధార్థం.


**పార్టీ మారకపోవడం ఒక్కటే...**

భద్రాచలం ఎంఎల్ఏ అభ్యర్థిగా తిరిగి సిట్టింగ్ ఎంఎల్ఏకే అవకాశం ఇవ్వడంపై కాంగ్రెస్ పెద్దలు చెపుతున్న గొప్పలు హాస్యాస్పదంగానే ఉన్నాయి. అధికారపార్టీ నుండి అవకాశం ఉన్నా భద్రాచలం ఎంఎల్ఏ పార్టీ మారలేదనే ఒక్క కారణం తిరిగి ఆయనకే టిక్కెట్ ఇచ్చేలా చేసింది. కానీ నియోజకవర్గంలో దళితబంధు మాటున సాగిన కలెక్షన్ల అరాచకం పార్టీకి నష్టంఅనే విషయం కాంగ్రెస్ పెద్దలకు ఎందుకుఅర్థంకాలేదో అనేది ఇక్కడ ప్రశ్నార్థకం.నియోజకవర్గంలో ప్రాజెక్టుకు అడ్డుకునే విషయంలో ఆర్థికపరమైన భారీ డిమాండ్ల కారణం అనేది కాంగ్రెస్ అధిష్ఠానంకు వారి నిఘా విభాగాలు తెలియపర్చలేదా..?అనే చర్చలు నియోజకవర్గంలో సాగు తున్నాయి. అధికారపార్టీ ప్రలోభాలు పెట్టిన తమ ఎంఎల్ఏ పార్టీ మారలేదనే అభిమానం అధిష్ఠానం చూపిస్తున్నా దళితులనుండి సొమ్ములు వసూళ్ళు చేయడాన్ని సమర్ధిస్తారా అనే ప్రశ్నలు ప్రశ్నార్థకంగానే మిగిలిపోతున్నాయి.

## పెట్రోలింగ్ మరిచిన పోలీసులు

*ప్రభాతవార్త నవంబర్ 2 (ప్రభాతవార్త):*

హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలతో పాటు స్థానిక హసన్‌పర్తి టౌన్ లో సైతం రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహించడం లేదని వివిధ గ్రామాల ప్రజలు తెలిపారు. వివిధ పనులపై వెళ్లిన మహిళలు, విద్యార్థినిలు, రాత్రి సమయాల్లో, ఇంటికి చేరుకునే, క్రమంలో యువకులు మత్తు పదార్థాలు సేవించి తిరగడంతో భయభ్రాంతులకు



గురవుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రాత్రి 10 గంటల తర్వాత తప్పకుండా పోలీసు సిబ్బంది గ్రామాల్లో తిరుగుతూ పెట్రోలింగ్ నిర్వ హించాలని ప్రజలు కోరుతున్నారు. కొంతమంది యువకులైతే రాత్రి సమయం మొత్తము వీధుల్లోనే గడుపుతూ వివిధ రకాల చేష్టలను ప్రదర్శిస్తున్నట్లు గ్రామస్తులు వాపోతున్నార. యువత పెద్ద ఎత్తున మద్యం సేవిస్తూ చీకటి ప్రదేశాల్లో ఉండడం వలన వారిని చూసి దారి వెంబడి వెళ్లే మహిళల, విద్యార్థినిలు భయంతో ఇంటికి చేరుకుంటున్నామని వాపోయారు. ఇప్పటికైనా స్థానిక హసన్‌పర్తి పోలీస్ శాఖ వారు పెట్రోలింగ్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామాల్ల, టౌన్ లోని ప్రజలకు రక్షణ కల్పించాలని కోరుకుంటున్నారు.

## మద్యం అమ్మకాలపై ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి

*మహబూబాబాద్, నవంబర్02, (ప్రభాతవార్త*



మహబూబాబాద్‌జిల్లాలో మద్యం అమ్మకాలపై దృష్టి పెట్టాలని ఆకస్మిక తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి శశాంక ఆదేశించారు. గురువారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీతో కలిసి మాట్లాడుతూ.. జిల్లాలో మద్యం విక్రయాలు జరుగుతున్నాయని అధికారులు ఆకస్మిక దాడులు చేపట్టాలని ఆదేశించారు. ప్రతిరోజు 900లీటర్ల గుడుంబా అమ్మకాలు జరిగే ప్రాంతాలలో కేవలం పదుల సంఖ్యలోనే కేసులు నమోదు చేయడం సరికాదన్నారు. ఇసుక తరలింపుపై మాట్లాడుతూ.. జాతీయ రహదారులపై ఇసుక ట్రాక్టర్లు కనిపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం బైండోవర్ కేసులు, వనరల్ బుల్ మ్యాపింగ్ క్రిటికల్ పోలింగ్ స్టేషన్లపై సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు ఎస్పీ చెన్నయ్య, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నర్మద, తహశీల్దార్లు, ఎంపిడివోలు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర కమిటీలో జిల్లా నుండి నలుగురికి అవకాశం

**..అనుబంధ సంఘాలతో అత్యవసర సమావేశం**

**..మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి**

**..వరంగల్ జిల్లా ఇంఛార్జి మంద రాజు మాదిగ**

*వరంగల్ నవంబర్ 2 (ప్రభాతవార్త):*

ఈ నెల నవంబర్ 11న హైదరాబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎం.ఆర్.పి.ఎస్, ఎం.ఎస్.పి వరంగల్ జిల్లా ఇంఛార్జి మంద రాజు మాదిగ పిలుపునిచ్చారు. గురువారం నగరంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశ్ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన అత్యవసర సమావేశంకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీలో అవకాశం పొందిన చేతల రమేశ్, జిల్లెల మురళి, గట్టగల్ల ప్రశాంత్, భైరపాక సిద్దులును సన్మానించారు. అనంతరం రాజు మాదిగ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు. ఆర్.పి.ఎస్, ఎం.ఎస్.పి అనుబంధ సంఘాల ఎం.ఈ.ఎఫ్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం సంతోషం అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల చట్టబద్ధత సాధన కొరకై వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని నవంబర్ 11న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరుగు మాదిగల విశ్వరూప మహాసభకు ముఖ్యఅతిథిగా గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రావడం జరుగుతుంది. జాతి ఆవేదనను ప్రతి ఇక్కరు చాటి చెప్పాల్సిన అవసరం ఉందని ప్రతి మాదిగ, ఉపకులాల ప్రజల్ని చైతన్యవంతం చేసి గ్రామాలనే ఉద్యమ కేంద్రాలుగా మార్చి ప్రతి ఒక్కరిని ఇంటికి తాళాలు వేసి మన బిడ్డల భవిష్యత్తు తరలి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళ్ళే పెళ్లి ప్రణయ్ దీప్ మాదిగ, ఎంఎస్పి నర్సంపేట నియోజకవర్గం ఇన్చార్జి, ఎం.ఈ.ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు పల్లె ఉదయ్ మాదిగ, ఎం.ఎస్.పి తడుగుల విజయ్ మాదిగ, నర్సంపేట నియోజకవర్గ కో ఇంఛార్జి, వర్ధన్నపేట నియోజకవర్గం ఇన్చార్జి మాసాని గోపాల్ మాదిగ, తూర్పు నియోజకవర్గం ఇన్చార్జి ఈర్ల కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను మధుకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఈసంపెల్లి రాజు మాదిగ, ఇనుముల పూర్ణయ్య మాదిగ, తాళ్ల రమేష్ మాదిగ, గీసుకొండ మండల ఇన్చార్జి బిర్రు గోపాల్ మాదిగ, వర్ధన్న పేట మండల ఇన్చార్జి గోలి సుధాకర్ మాదిగ, పర్వతగిరి మండల ఇన్చార్జి జిల్లా ధర్మన్న మాదిగ, వరంగల్ మండల ఇన్చార్జి గంగారపు మల్లన్న మాదిగ, ఖిల వరంగల్ మండల ఇన్చార్జికోల రాజు మాదిగ, రాయపర్తి మండల ఇన్చార్జి వశపాక కుమార్ మాదిగ, ఎం.ఈ.ఎఫ్ సీనియర్ నాయకులు కొత్తూరి ప్రభాకర్, తక్కలపల్లి రాజశేఖర్‌పాల్గొన్నారు.



# దొంగతనాలు చేసిన వ్యక్తి అరెస్ట్..

**-నేరస్థుడు మంచిర్యాల జిల్లా చెన్నూరు వాసి..! -నిందితుని నుండి బంగారం, సెల్‌ఫోన్ స్వాధీనం -వివరాలు వెల్లడించిన కాటారం సిఐ రంజిత్ రావు**



కాటారం, నవంబర్ 2, ప్రభాతవార్త
కాటారం మండలంలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని గురువారం కాటారం పోలీసులు అరెస్ట్ చేశారు. దొంగతనాలకు పాల్పడ్డది మంచిర్యాల జిల్లా చెన్నూరి వాసిగా గుర్తించారు. నిందితుడు చింతకింది సతీష్‌గా తెలిపారు. సీసీ ఫుటేజ్, వేలి ముద్రల ఆధారంగా నిందితుడి వద్ద నుండి మూడు చైన్‌లు, రెండు చెవి రింగ్స్, 10గ్రాములు వెండి పట్టీలతో పాటు ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...నేరాలకు పాల్పడే వారు వారి భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని మెదలాలని, అత్యాశతో ముందుకు సాగాలనే కక్కుర్తితో కొంతమంది తమ జీవితాలను సర్వ నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ప్రస్తుతం పోలీస్ వ్యవస్థ హైటెక్ టెక్నాలజీతో ముందు పోతుందని, తద్వారా ఎంతటి నిందితులైన చరలో చిక్కక తప్పదని, కావున ఎవ్వరూ కూడా ఇలాంటి పనులకు పూనుకొని తమ జీవితాలను అబాసుపాలు చేసుకోవద్దని అన్నారు. ఈసమావేశంలో వారితో పాటు కాటారం కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్, ఎస్ఐ-2 సురేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని భలోపేతం చేయాలి



దుగ్గొండి, నవంబర్ 2, ప్రభాతవార్త
గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని భలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని నర్సంపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని రాజ్యాతండా గ్రామంలో గురువారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఒక్కసారి పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఆదరించి గెలిపించాలన్నారు. నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బానోతు రవీందర్‌రావు, ఎంపిటిసి పిండి కుమారస్వామి, నాయకులు కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, రాజు, రమేష్, కుమార్, శ్రీనివాస్, నరేందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు డా.గుండాల పరామర్శ



చెన్నారావుపేట, నవంబర్ 2, ప్రభాతవార్త
మండలంలోని నీ మృతుల కుటుంబ సభ్యులను నర్సంపేట నియోజకవర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.గుండాల మదన్‌కుమార్ గురువారం పరామర్శించారు. మండలంలోని రామన్నకుంటతండాకు చెందిన ఫకీరా, పాపయ్యపేట గ్రామానికి చెందిన హంస ఉప్పలమ్మ బాదావత్ బాలులు ఇటీవలే మృతిచెందారు. విషయం తెలుసుకున్న డా.మదన్‌కుమార్ మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళ్లర్పించి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ పరామర్శలో ఆయన వెంట బీఎస్పీ నాయకులు బుర్రి సాగర్, ఒంటరి రాములు, మంచాల హరీష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఆత్మల పండుగ వేడుకలు

చెన్నారావుపేట, నవంబర్ 2, ప్రభాతవార్త
చెన్నారావుపేట మండలంలోని ఖాదర్‌పేట, సూర్యపేటతండా, క్రీస్తునగర్‌నెంబర్‌వన్ కాలనీ, లింగగిరి గ్రామాలలో గురువారం సమస్త ఆత్మల పండుగ(సమాధుల పండుగ) వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అలంకరించబడిన సమాధులపై పూలమాలలు, పువ్వులతో అలంకరించి క్యాండిల్స్ వెలిగించారు. అనంతరం పాస్టెట్ చైర్మన్ రెవ.ఇ.సహోదర్ మాట్లాడుతూ ఆత్మల శాంతి కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 2న మృతిచెందిన పెద్దలను జ్ఞాపకం చేసుకోవడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ గ్రూప్ సెక్రటరీ ఆకుల అశోక్, పాస్టేట్ సెక్రటరీ గోపు శ్రీనివాస్‌రెడ్డి, మిషన్ అండ్, ఇవాంజలీజం, సెక్రటరీ గట్ల రవీందర్, యూత్ సెక్రటరీ గొట్ల హనోక్, ట్రెజరర్ శంకేషి రంజిత్, సూర కార్తిక్, చీర రవి, జన్ను రవి, మహిళలు పాల్గొన్నారు.



## బహుజనులతోనే రాజ్యాధికారం సాధ్యం



చెన్నారావుపేట, నవంబర్ 2, ప్రభాతవార్త
బహుజనులతోనే రాజ్యాధికారం సాధ్యమవుతుందని బిఎస్‌పి నర్సంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గుండాల మధన్‌కుమార్ అన్నారు. మండలంలోని పత్తినాయక్‌తండా నుండి 5 కుటుంబాలు బిఎస్‌పి పార్టీలో చేరారు. డాక్టర్ మదన్‌కుమార్ మాట్లాడుతూ పని మనది ఫలితం వారిది. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తన పదవికి రాజీనామా చేసి ఈ రోజు బహుజనుల కోసం త్యాగం చేస్తున్నారు. మన రాజ్యాం వస్తేనే మన బ్రతుకులు బాగుపడుతాయి. సమయం వచ్చింది. బహుజనులందరం ఏకమవుదాం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అగ్రకులంలో పేదలు అంతా ఏకమై బహుజన రాజ్యంకై కృషి చేద్దాం ఇంకా ఎన్నాళ్లు మోసపోదం ఇక వాళ్ల ఆటలు సాగవు సాగనివ్వమన్నారు. నర్సంపేట గడ్డపైన బహుజనుల జెండా ఎగరవేస్తాం అన్నారు. పార్టీలో చేరిన వారిలో దారావత్ వెంకటేష్, గుగులోతు కుమార్, దారావత్ వెంకన్న దారావత్‌కుమార్, సభావత్ ధ్వలి తదితరులు ఉన్నారు.

## నెక్కొండలో ఫుట్ మార్చ్ కార్యక్రమం



నెక్కొండ, నవంబర్ 2, ప్రభాతవార్త
మండలంలోని నెక్కొండ పిఎస్ పరిధిలోని నెక్కొండ, రెడ్లవాడ గ్రామాలలో బిఎస్ఎఫ్ సిబ్బందితో సిఐ నెక్కొండ ఎస్ఐ నెక్కొండ, పోలిస్ సిబ్బందితో కలిసి రాభోయే జనరల్ ఎలక్షన్స్ దృష్టా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా ఫుట్ మార్చ్ కార్యక్రమం నిర్వహించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



దుగ్గొండి, నవంబర్ 2, ప్రభాతవార్త
మండలంలోని చాపలబండ గ్రామానికి చెందిన యాదగిరి రాజ్‌కుమార్ ఇటీవల విద్యుత్‌షాక్‌తో మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. గిర్నిబావి చైతన్య గురుకుల విద్యాలయం 2002-2003లో పదో తరగతి బ్యాచ్‌కు చెందిన తోటి స్నేహితులు చేయిచేయి కలిపి రాజ్‌కుమార్ కూతురు సరయుశ్రీ పేరు మీద రూ.1,72,500 వసూలు చేసి ఏపిజీవిబి ఫిక్స్‌డు డిపాజిట్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు సింగతి కార్తిక్, సింగనబోయిన శ్రీశైలం, ఏడెల్లి రజినీకర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ప్రైవేటు ఆసుపత్రిలో బాలింత మృతి



నర్సంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త
పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో బాలింత మృతిచెందిన సంఘటన గురువారం తెల్లవారు జామున జరిగింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పట్టణంలోని ద్వారకపేట రోడ్డులో గల వందన నర్సింగ్‌హోమ్‌కు పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన ఉమాస్రవంతి(26) అనే గర్భిణీ డెలివరి కోసం ఆసుపత్రికి వచ్చింది. డాక్టర్ రాజారాం బుదవారం మధ్యాహ్నం సర్జరీ చేయగా ఆమెకు ఇద్దరు కవళలు పుట్టారు. పిల్లలు బరువు తక్కువగా ఉండటంతో వారిని వరంగల్ ఎంజిఎంకు రిఫర్ చేశారు. ఇదిలా ఉండగా గురువారం తెల్లవారు జామున ఉమాస్రవంతి అకస్మాత్తుగా మృతిచెందింది. దీంతో డాక్టర్ రాజారాం నిర్లక్ష్యం కారణంగానే తన భార్య మృతిచెందిందని భర్త నాగరాజు ఆరోపించారు. సర్జరీ చేసిన అనంతరం డాక్టర్ ఒక్కసారి కూడా పేషెంట్‌ను పట్టించుకోలేదని కంపౌండర్ ట్రీట్‌మెంట్ చేయడం వల్లనే మృతిచెందినట్లు ఆరోపించారు. నా భార్య చావుకు కారకులైన డాక్టర్‌పై చర్య తీసుకొని తగిన న్యాయం చేయాలని నాగరాజు వాపోయారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



చెన్నారావుపేట, నవంబర్ 2, ప్రభాతవార్త
మండలంలోని సూర్యపేట తండా గ్రామంలో మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆర్థిక సాయం అందించారు. గ్రామానికి చెందిన వాంకుడోత్ ఎంకట్రాం, ధరా వత్ మన్యాలు మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తండాకు చేరుకొని వారి మృతి పట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన వంతు సహాయంగా ఒకరికి రూ.15వేలు మరొకరికి 5వేలు అందించారు. సమస్యలతో మరిణించడం జరిగింది. కావున నర్సంపేట ఎమ్మెల్యే వచ్చి 15వేలు మరొకరికి 5వేలు అందించి మనోధైర్యం కల్పించారు. ఎమ్మెల్యే వెంటే సర్పంచ్ దారవత్ కిషన్, ఎంపీటీసీ డి.శ్రీను. ఉప సర్పంచ్ డి.శోభన్, ఖాదర్పేట్ సర్పంచ్ ఏ.కుమారస్వామి, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు డి.బాలు, డి.రెడ్య, డి.భాస్కర్, డి.శ్రీను, డి.జవహర్, డి.కొండ, డి.వెంకటేష్, డి.మురళీ తదితరులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం



చెన్నారావుపేట, నవంబర్ 2, ప్రభాతవార్త
మండలంలోని పలు గ్రామాల్లో అధికార బిఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. రాష్ట్రబంధు, డైరెక్టర్ మండల ఎన్నికల ఇన్చార్జ్ రాయిడి రవీందర్‌రెడ్డి ఆదేశాల మేరకు కన్వీనర్ కంది కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పాతముగ్ధుంపురం గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్వన్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. అలాగే జగ్గుతండాలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బాల్నె వెంకన్న ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కన్వీనర్ కంది కృష్ణచైతన్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టికెట్ మాదే..గెలుపు మాదే...

**-భాజపా ఎమ్మెల్యే టికెట్ సునీల్ రెడ్డికే కైవసం**

**-సంబరాలు జరుపుకున్న భాజపా శ్రేణులు**

కాటారం, నవంబర్ 2, ప్రభాతవార్త

టికెట్టు మాదే..గెలుపు మాదే అని కాటారం మండల భాజపా మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం బీజేపి అధిష్టానం మంథని భాజపా ఎమ్మెల్యే అభ్యర్థిగా చంద్రుపట్ల సునీల్ రెడ్డిని నియమించడం పట్ల భాజపా శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాటారం మండలకేంద్రంలో భాజపా శ్రేణులు భాణసంచా కాల్చి పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమంలో కాటారం మండల ఇంచార్జ్ ఎడ్ల సదాశివ్, చింతకాని ఎంపిటీసీ ఉడుముల విజయ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పిర్రెడ్డి హన్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి గంట అంకయ్య, పూసాల రాజేంద్ర ప్రసాద్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి చకినారం శ్రీహరి, మండల కార్యదర్శి బొంతల రవీందర్, బీసుల ఎర్రయ్య, మండల యూత్ అధ్యక్షుడు బొద్దు శివకుమార్, మెరుగు సౌజన్య, బూత్ అధ్యక్షుడు ఐలి తిరుపతి, మేకల సంపత్, బిద్ది రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

-చల్ల పయణం ఎటు వైపు...?

గత కొన్ని రోజులుగా పిపిసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి చేరికతో భాజపా ఎమ్మెల్యే అభ్యర్థిత్వంపై కొంత మేరకు ఇటు అటుగా గాలులు వీచాయి. దీంతో ఎమ్మెల్యే అభ్యర్థిత్వంపై భాజపా అధిష్టానం చంద్రుపట్ల సునీల్ రెడ్డిని ప్రకటించడంతో ఆశలు పెట్టుకున్న వారిలో కొంతమేరకు నిర్వీర్యమైనాయని చెప్పుకోవచ్చు.



జిల్లా నాయకత్వంలో క్రియాశీలకంగా ఉన్న వ్యక్తులు సైతం చంద్రుపట్ల సునీల్ రెడ్డికి సైతం బలపరచకుండా వారి వ్యతిరేఖతను చాటుకునే విధంగా చేసిన వారిని పార్టీ ఏమేరకు నిర్ణయాలు తీసుకుంటుందో అని భాజపా శ్రేణులు వేచి చూడడం గమనార్హం. ఇప్పటికే బిఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగపాటు తిన్న చల్ల నారాయణ రెడ్డి ఇటీవలే బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం బీజేపిలో చేరిన విషయం తెలిసిందే. కానీ వారి ఆశల మేరకు టికెట్ రాకపోవడం గమనార్హం. కాగా చల్ల నారాయణ రెడ్డి మంథని ఎమ్మెల్యేగా పోటీ చేయనున్నాడా లేకా సద్దుమణిగి ఉంటున్నారా అనేది తెలియాల్సి ఉందనేది తెలియకుంది.

# కాటారం వార్త

## మైన్స్ సేఫ్టీ స్టాండర్స్ కొనసాగించాలి

**-రక్షణపై సిబ్బందికి అవగాహన**



మల్హర్‌రావు, నవంబర్ 2, ప్రభాతవార్త

54వ వార్షిక రక్షణ పక్షోత్సవాలను పురస్కరించుకొని సింగరేణి కాలరీస్ బృందం ఎన్‌విరావు బృందం ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో తాడిచర్ల ఓసీ మైన్‌ను తనిఖీ చేశారు. ఉదయం స్పెషల్ సేఫ్టీ కమిటీ వారితో సమావేశమై ప్రమాదాల స్థితిగతులు అవగాహనలను పరిశీలించారు. అలాగే టీం సభ్యులంతా మైన్‌ను తనిఖీ చేసి వర్కింగ్ స్థానంలో ఉన్న సిబ్బందిని రక్షణపై ఉన్న అవగాహనను పరీక్షించారు. సిబ్బంది సమాధానాలను విని తనిఖీ బృందం సంతృప్తి చెందింది. వారి స్పాట్ ప్రైసెస్ ప్రజంటేషన్‌ను చేశారు. తనిఖీల్లో భాగంగా 2021 సంవత్సరానికి బెస్ట్ ప్రాక్టీస్‌పై వచ్చిన బహుమతిని కన్వీనర్ చేతుల మీదుగా ఏజెంట్ పి.బాలరాజు, జీఎం పి.మోహన్ రావు, మైన్ మేనేజర్ కెఎస్ఎన్ మూర్తి, సేఫ్టీ ఆఫీసర్ కె.సురేష్ బాబులకు అవార్డును అందజేశారు. అనంతరం సేఫ్టీ పైన ఒక చిన్న నాటికను ప్రదర్శించారు. నాటిక ఆహుతులను చూపరులను ఆకట్టుకుంది, క్విజ్ కాంటెస్ట్‌లో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈసందర్భంగా టీం కన్వీనర్ ఎన్‌వి రావు మాట్లాడుతూ..గనులలోని పని స్థలాలు గానీ, యంత్రములు పని విధానం గానీ చాలా ఉన్నదని మెచ్చుకోవడం జరిగింది. మైన్స్ యొక్క సేఫ్టీ స్టాండర్స్ ఇలాగే చక్కగా కొనసాగించాలని సూచించారు. గని యొక్క లైటింగ్ ఇన్స్పెక్షన్ చేశారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన ధన్వాడ సర్పంచ్

**-పార్టీలోకి స్వాగతించిన పుట్ట మధూకర్**



కాటారం, నవంబర్ 2, ప్రభాతవార్త

మండలంలోని ధన్వాడ గ్రామ సర్పంచ్ జంగిలి నరేష్ కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీమంత్రి, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సొంత ఇలాఖాలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు బిఆర్ఎస్ గూటికి చేరడం విశేషం. కాంగ్రెస్ పార్టీకి చెందిన ధన్వాడ సర్పంచ్ జంగిలి నరేష్ బిఆర్ఎస్‌లో చేరగా వారిని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. అదేవిధంగా ధన్వాడ ఉపసర్పంచ్ జంగిలి రజిత-రమేష్ కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్‌లో చేరారు. అదేవిధంగా ఆదివారంపేట గ్రామానికి చెందిన దుర్గం రాజబాబును పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో భూపెల్లి రాజు, వీరగోని కిరణ్ గౌడ్, తోంబర్ల వెంకటరమణ, కుమ్మరి అశోక్, బోడ ఏడుకొండలు, బోడ తిరుపతి, తులిసెగారి రణధీర్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో పలువురి చేరిక



మహముత్తారం, నవంబర్ 2, ప్రభాతవార్త

మండలంలోని మాదారం, కొర్లకుంట గ్రామాలకు చెందిన 80మంది బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి ఏఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి స్వాగతించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు బెల్లంకొండ కిష్టయ్య, మాజీ సర్పంచ్ ముక్కెర రాంనారాణ గౌడ్, నాయకులు తైనేని సంపత్, కండెల శ్రీను, తైనేని సంతు తదితరులు ఉన్నారు.

## అన్ని వర్గాల ప్రజలను దోచుకుంటున్న కేసిఆర్

**- బిజెపికి, బిఆర్ఎస్ బీటీం**

**- ఏఐసిసి అధికార ప్రతినిధి డాలిశర్మ**



పరకాల, నవంబర్ 2, ప్రభాతవార్త

గడిచిన తొమ్మిదేళ్లలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ కేసిఆర్ తాను మాత్రం దోచుకొని దాచుకున్నాడని ఏఐసిసి అధికార ప్రతినిధి డాలిశర్మ విమర్శించారు. గురువారం సాయంత్రం స్థానిక ఆర్ఆర్ గార్డెన్‌లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని కల్లకుంట్ల కుటుంబం దోచుకొంటుందని ఆరోపించారు. తెలంగాణ సెంటిమెంట్‌తో 2014లో మొదటిసారి గద్దెనెక్కిన కేసిఆర్ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామి నెరవేర్చలేదని దుయ్యబట్టారు. తెలంగాణ మొదటి ముఖ్యమంత్రిగా దళితున్ని చేస్తానని చెప్పి దళితులను వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. 2018లో మరోసారి ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన కేసిఆర్ తొమ్మిదిన్నర ఏళ్ల గడుస్తున్న ఏ ఒక్క హామి నెరవేర్చకుండా తన గారడి మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత అన్ని వర్గాలను మోసం చేశారని, ఐదు లక్షల కోట్ల అప్పుతెచ్చి ప్రతి పౌరుని నెత్తిపై భారం మోపారని అన్నారు. అందుకని మాట ఇచ్చి మోసం చేయడంలో కేసిఆర్ సిద్ధహస్తుడని పేర్కొన్నారు. ఇలాంటి వాళ్లను నమ్మరాదని పేర్కొన్నారు. దేశానికి కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నిస్తున్నారని, దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని ఆమె అన్నారు. అనేక ప్రణాళికలు రచించి, వాటిని అమలు చేసిన చరిత్ర కాంగ్రెస్‌దని అన్నారు. ఉపాధిహామి పథకాన్ని తెచ్చి నిరుపేదలకు ఉపాధి కల్పించిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. కర్ణాటకలో ఐదు గ్యారంటీ పథకాలు ఇప్పటికే అమలు చేస్తున్నామని తెలిపారు. తొలుత కుంగి పోయిన మేడిగడ్డ బ్యారేజీని చూసి, ఆ తర్వాత కర్ణాటకకు వెళ్లి అక్కడి కరెంట్ సరఫరాను చూడాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో కొయ్యడ శ్రీనివాస్, పంచగిరి జయమ్మ కొలుగూరి రాజేశ్వరరావు, గోనాథ్, రంజాన్‌అలీ, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తిలో కేంద్ర బలగాలు

ప్రభాతవార్త నవంబర్ 2 ప్రభాతవార్త:

ఈ నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచాకొని ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఎన్నికలు సవ్యంగా జరుగుటకు ఎలాంటి అవాంచనీయ సంఘటనాలు జరుగకుండా ముందు జాగ్రత్తగా మండల కేంద్రానికి కేంద్ర బలగాలను వచ్చినట్లు స్థానిక ఎస్సై రాజు కుమార్ తెలిపారు మండల కేంద్రములో బలగాల అధ్వర్యంలో కవాత్ నిర్వహించినట్లు వారు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలనిఈ సందర్భంగా అన్నారు.

## ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్ నాయకుల విస్తృత ప్రచారం



మహముత్తారం, నవంబర్ 2, ప్రభాతవార్త

ఏఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మహముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ పెట్టిన ఆరు గ్యారంటీలపై ఇంటింటా తిరుగుతూ ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. నర్సింగాపూర్ సర్పంచ్ లక్కిరెడ్డి శ్రీనివాస రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు ఖయ్యూం, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ హట్కర్ కిషన్, యూత్ అధ్యక్షుడు కాల్నేని దేవేందర్, ఉపాధ్యక్షుడు అడ్డూరి దేవరాజు, గొంతి సుమన్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు పాల్గొన్నారు.




# అభివృద్ధికి చిరునామా బిఆర్ఎస్

**- ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి**
**- పరకాల, నడికూడ మండలాల్లో ఎన్నికల ప్రచారం**
**- భారీగా హాజరైన నాయకులు, కార్యకర్తలు**

**పరకాల, నవంబర్ 1, ప్రభాతవార్త**

అభివృద్ధికి చిరునామా బిఆర్ఎస్ అని అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కోరారు. గురువారం వెంకటేశ్వరపల్లిలోని అంజనేయస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. పరకాల, నడికూడ మండల పరిధిలోని వెంకటేశ్వరపల్లి, నార్తపూర్, చర్లపల్లి, కామారెడ్డిపల్లి, అలియాబాద్, పోచారం గ్రామంలో మొదటి రోజు ఎన్నికల ప్రచారం బోనాలతో పూల వర్షంతో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి నియోజకవర్గంలో మనమే గెలుద్దామని, మనకు అవసరమైన అభివృద్ధి మనమే చేసుకుందామన్నారు. నవంబర్ 30న కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ప్రతి ఒక్క కార్యకర్తకు కూడా న్యాయం చేసిందన్నారు. పరకాల నియోజకవర్గంలో రూ5500 కోట్ల అభివృద్ధి ఐదేళ్లలో జరిగిందన్నారు. మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివృద్ధి పథంలో తీసుకెళ్లే సత్తా కేసిఆర్‌కి ఉందన్నారు. పరకాల నియోకవర్గంలో ఎప్పుడు లేని విధంగా అభివృద్ధి పనులు నిర్వహించిన గనత బిఆర్ఎస్ పార్టీదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమంతో ఆనందాలతో తులనాడుతున్న తెలంగాణ రాష్ట్రంలో ఓటు అడిగే హక్కు కాంగ్రెస్‌కు లేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే వారంటీ లేని గ్యారంటీ కార్డును నమ్మవద్దన్నారు. గతంలో ఎన్నో ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ హయాంలో మంచినీరు. కరెంటు, మౌళిక సదుపాయాలు ఎందుకు కల్పించలేకపోయిందో ఒకసారి ప్రజలు నెమరు వేసుకోవాలన్నారు. ఆచరణకు సాధ్యం కాని హామీల పేరుతో ఓట్లు దండుకోవాలని చూస్తున్న కాంగ్రెస్‌కు డిపాజిట్లు కూడా రాకుండా చూడాలన్నారు. బాధ్యతాయుతమైన బిఆర్ఎస్ మేనిఫేస్టోతోనే ప్రజలకు భరోసా అన్నారు. మన సమస్యలుమనమైతేనే పరిష్కరించుకోగలుగుతామన్నారు. మన కారు గుర్తుకు ఓటేసి గెలిపించుకొని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. తనను మరోసారి ఎమ్మెల్యేగా ఆధరిస్తే ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి కేసిఆర్, కేటీఆర్‌ల సమకారంతో పరకాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని ఈ సందర్భంగా ప్రజలకు హామి ఇస్తున్నానని అన్నారు.



**లక్ష మెజార్టీతో గెలుస్తా..**

ప్రతి చోట ప్రభుత్వం లబ్ధిదారులు ఎందరో ఉన్నారని, పార్టీలతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందిస్తున్నట్లు చల్లా ధర్మారెడ్డి తెలిపారు. కేసిఆర్, మళ్లీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధులు ఎంతగానో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. గతంలో కంటే ఈ సారి లక్ష మెజార్టీతో గెలుస్తాననే ధీమా వ్యక్తం చేశారు. రెట్టింపు ఉత్సాహంతో అంకితభావంతో ప్రజలకు సేవ చేస్తూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతిరెడ్డి, మధుసూధన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను, పిఎసిఎస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్‌రెడ్డి, సమ్వయ కమిటీ సభ్యులు చందుపట్ల రమణారెడ్డి, పావుశెట్టి వెంకటేవ్వర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎర్రబెల్లికి మద్దతు తెలిపిన హామాలీ సంఘం



**రాయపర్తి, నవంబర్ 2, ప్రభాతవార్త**

పాలకుర్తి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు హామాలీ సంఘం సంపూర్ణ మద్దతు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని మండల పార్టీ కార్యాలయంలో మొరిపిరాల గ్రామానికి చెందిన హామాలీ సంఘం నాయకులు తమ పూర్తి మద్దతు రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు ఉంటుందని ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. అనంతరం మండలాన్ని ఎన్నికల ఇంచార్జి గుదిపూడి గోపాల్‌రావు, మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్‌ల సమక్షంలో పలువురు వల్లపు బిక్షము, దొంతరబోయిన యాకయ్య, నేతావత్ రామోజీలు, బిఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, ఆ్రమ పార్టీ ఇంచార్జి వేముల రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు చేగూరి మల్లేష్, మండల పార్టీ నాయకులు నాగపూరి అశోక్, సర్పంచ్ సూదుల దేవేందర్, ఎంపిటిసి మునావత్ వెంకన్న, ఉపసర్పంచ్ ఏనుగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలవనున్న జర్నలిస్ట్



**రాయపర్తి, నవంబర్ 2, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగభోయే ఎన్నికల్లో వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే పట్టణానికి చెందిన అభ్యర్థిగా సీనియర్ జర్నలిస్ట్ అయిత ప్రవీణ్‌కుమార్ బరిలో నిలవనున్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రానికి ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో అయిత ప్రవీణ్‌కుమార్ ఎన్నికల అధికారుల నుండి నామినేషన్ పత్రాలు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఈ అవకాశం ద్వారా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటి చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం నుండి ఆమోదం పొందిన పార్టీ అభ్యర్థిగా నైనా లేద స్వతంత్ర్య అభ్యర్థిగానైనా పోటి చేస్తానని అన్నారు. ఈ నెల 5, 7 తేదిల్లో మూడు సెట్ల నామినేషన్ దాఖలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

## నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం




**నర్సంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త**

భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు శాసన సభ ఎన్నికల నిర్వాహణలో భాగంగా నామినేషన్ల ప్రక్రియ నేటి నుండి నర్సంపేట నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ప్రారంభం కానున్నదని 103 అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కృష్ణవేణి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులతో మీటింగ్ ఏర్పాటు చేసి నామినేషన్ ప్రక్రియలో తీసుకోవాలసిన జాగ్రత్తలు గురించి రిటర్నింగ్ అధికారి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించడం జరిగిందని వారు అన్నారు. నవంబర్ 3 నుండి 10 వరకు నామినేషన్ ప్రక్రియ జరుగునని, ఈ ప్రక్రియలో ఉదయం 11 నుండి సాయంత్రం 3గంటల వరకు నామినేషన్లు స్వీకరించబడునని వారు అన్నారు. ప్రభుత్వ సెలవు దినం రోజున నామినేషన్లు స్వీకరించబడవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ ఆర్టీల ప్రతినిదులు, నియోజకవర్గం ఎంఆర్వోల విశ్వప్రసాద్, ఫణికుమార్, రాజేష్, కిరణ్‌కుమార్, రాజ్‌కుమార్, రవి చంద్రా, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన ముస్లింసోదరులు



**నెక్కొండ, నవంబర్ 2, ప్రభాతవార్త**

నెక్కొండ పట్టణ కేంద్రానికి చెందిన ముస్లిం మైనార్టీ సోదరులు నర్సంపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రతి ముస్లిం కుటుంబానికి అందేవిధంగా చూస్తామని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మహమ్మద్ ఖలీల్, సయ్యద్‌షమీం, సయ్యద్, షఫిక్, మాజీ మండల కోఆప్షన్ మెంబర్ ఎండి. ఇబ్రహీంఖాస్, షేక్ పాషా, అబ్దుల్‌రహీం, ఎండి. అమిరుద్దీన్, షేక్ అహ్మద్, హుస్సేన్, ఎండి. అంకూస్, ఎండి. అక్జిల్, రాజ్, మహ్మద్, తదితరులు ఉన్నారు. పార్టీలో చేరిన వారికి దొంతి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించింది బిఆర్ఎస్

**- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



**పరకాల, నవంబర్ 2, ప్రభాతవార్త**

పార్టీలకు అతీతంగా సక్షేమ పథ:కాలు లబ్ధిదారులకు అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. పరకాల మండలం కామారెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్, బిజెపి పార్టీల నుండి నాయకులు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో వారి నివాసం నందు బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పరకాలలో గత 60 ఏండ్లుగా జరగని అభివృద్ధి గత 10 ఏండ్ల కాలంలో జరిగిందని, పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి కేసిఆర్ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిదులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధిపై చిత్తశుద్ధి లేని పెద్దిని ఓడించాలి

**నర్సంపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ ప్రభుత్వంలో నర్సంపేట ఎమ్మెల్యే పట్టణ అభివృద్ధి పై చిత్తశుద్ధి లేకుండా కమిసన్ల కక్కుర్తితో పట్టణ అభివృద్ధిని విస్మరించారని కాబట్టి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలని నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్, క్లస్టర్ ఇంచార్జ్ వేముల సాంబయ్య గౌడ్ పేర్కొన్నారు. గురువారం నర్సంపేట పట్టణలంఓని 23, 24 డివిజన్‌లలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి హస్తం 6 గ్యారంటీ పథకాలు ఇంటింటికి చెప్పుకుంటూ ప్రచారం నిర్వహిఁచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించాలని సబ్బన్న వర్గాలు ఒకే తాటిపై వస్తున్నారని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో నర్సంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట పట్టణ అభివృద్ధిపై ఎలాంటి చిత్తశుద్ధి లేకుండా కేవలం ఊకదంపుడు మాటలతో కమిషన్ల కక్కుర్తితో పట్టణ అభివృద్ధిని విస్మరించారని దియ్యబట్టారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దిని ఓడించి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. గతంలో ఎమ్మెల్యేగా గెలవడం కోసం పెద్ది పలికిన ఏ ఒక్క హామీని కూడా పట్టణంలో నెరవేర్చలేదని ఇంటింటికి గ్యాస్ అంటూ వాడవాడలా బొందలు గుంతలు అందించారని ఎద్దేవా చేశారు. దళితుల ఓట్లు దండుకోవడానికి నాడు దళితుల కరెంటు బిల్లులు మాఫీ చేస్తామని ఆధార్ కార్డులు సేకరించిన బిఆర్ఎస్ నాయకులు మళ్లీ మన దళిత వాడల్లోకి మోసపూరిత మాటలతో మద్యంతో, డబ్బులతో వస్తున్నారని, నాడు దళితులకు ఇచ్చిన కరెంట్ బిల్లుల మాఫీ హామీపై ప్రజలు బిఆర్ఎస్ నాయకులను నిలదీయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రదాన కార్యదర్శి మాదాసి రవి, ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్, కార్యదర్శి గొర్రె నవీన్, నాంపల్లి వెంకటేశ్వర్లుగౌడ్, మాజీ వార్డు మెంబర్లు గాజుల రమేష్, మెరుగు సాంబయ్య, దండెం రతన్ కుమార్, హనుమకొండ ఆనంద్, 22, 23వ డివిజన్ ప్రెసిడెంట్లు పెద్దపెల్లి శ్రీనివాస్, కోయ శ్రీనివాస్, బాణాల శ్రీనివాస్, కొంకీస అరుణ రమేష్, కోంకీస మదన్ కుమార్, యూత్ నాయకులు జిజుల కార్తీక్, ఎండి వాజిద్ తదితరులు పాల్గొన్నారు.



# 20వ వార్డులో జోరుగా కొనసాగుతున్న బిఆర్ఎస్ ప్రచారం

**నర్సంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలోని 20వ వార్డులో వార్డు అధ్యక్షులు రావుల ఉమారాణి సతీష్ ఆధ్వర్యంలో గురువారం రెండవ రోజు నర్సంపేట బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపుకై ఇంటింటి ప్రచార కార్యక్రమంను కొనసాగించారు. ఈ సందర్భంగా రావుల ఉమారాణి సతీష్ మాట్లాడుతూ రెండూ రోజు 20వ వార్డులో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, నర్సంపేట అభివృద్ధిని నర్సంపేటలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి పెద్ది సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఇప్పుడు అమలు అవుతున్న సంక్షేమ పథకాలతో పాటు రాబోయే కాలంలో నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా మరింత అభివృద్ధి జరగాలన్న కూడా అది కేవలం పెద్ది సుదర్శన్ రెడ్డిని గెలిపిస్తేనే సాధ్యమవుతుందని తెలిపారు. కావున వార్డు ప్రజలందరూ మరో మారు కారు గుర్తుకు ఓటు వేసి పెద్ది సుదర్శన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు క్లస్టర్ ఇన్చార్జి బండి రమేష్, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు నల్ల సుధాకర్ రెడ్డి, చిలువేరు కొమ్మాలు, రామగోని సుధాకర్, పెండ్యాల రమేష్, సట్ల వీరయ్య, తౌటి ప్రభాకర్, పాలకుర్తి కృష్ణ, జెల్ల నరేష్, చిప్ప శ్రావణ్, నల్ల కోటి, చుక్క కనకయ్య, బబ్లు, వీరబోయిన స్వామి, మడిపెలిన కిషోర్, టి విజయ్, సుమన్, మహిళా నాయకులు చిప్ప మంజుల, ముత్యాల సుశీల తదితరులు పాల్గొన్నారు.



# వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం



**దుగ్గొండి, నవంబర్ 2, ప్రభాతవార్త**

ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చుడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావి కనిష్క ఫంక్షన్‌హాల్‌లో గరువారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ పార్టీల నుండి దొంతి మాధవరెడ్డి సమక్షంలో పలువురు మల్లంపల్లి సర్పంచ్ చుక్క రమేష్, మాజీ సర్పంచ్ మాచర్ల దేవేందర్‌గౌడ్, మాజీ ఎంపిటిసి గొల్లపల్లి రాముతో పాటు మరికొంత మంది పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ బడుగు బలహీన వర్గాల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అండగా నిలిచిందన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. రాభోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం పాటుపడాలన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని భలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలన్నారు. సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను గ్రామాల్లో గడప గడపకు తీసుకెల్లి కార్యకర్తలు ప్రజలకు అవగాహ పరచాలన్నారు. ఆరు గ్యారంటీ పతకాలకు ఆకర్షితులై పార్టీలో భారిగా చేసుతున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడితే ఇంటికో ఉద్యోగం వస్తుంది అనుకుంటే ఒక్కరికి కూడా రాలేదన్నారు. మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, కర్నకంటి పార్వత్మ, తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, ఒలిగె నర్సింగరావు, సౌడారపు బాలయ్య, బొనగాని ఆగయ్య, గిన్నె నర్సింహాస్వామి, కొలిపాక భాస్కర్, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి



**నర్సంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త**

నర్సంపేట ప్రముఖ వ్యాపారవేత్త చిలువేరు రమేష్ సతీమణి మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తు 150మంది మహిళలతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ సమాజంలో సగభాగమైన మహిళల శక్తియుక్తులను ఉపయోగించుకుంటేనే సమాజ అభివృద్ధి చెందుతుందని నర్సంపేట మహిళలు చాలా చైతన్యవంతులని అన్నారు ఈ సందర్భంగా పార్టీలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి మాట్లాడుతూ మాధవరెడ్డి గెలుపుతో మేము భాగస్వామ్యం అవుతామని గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తామని అన్నారు. పార్టీలో చేరిన వారిలో చిలువేరు రమేష్, తక్కళ్లపెల్లి ఉమాదేవి, ఎస్కే ఖాజాబీ, వజినపల్లి శారద, సుంకరనేని జానకి, కోమటి సరోజన, వేల్పుల శ్రీలత, కసిరెడ్డి అనసూయ, వెంగళ సంధ్య, బానోతు రజిత, ఓదెల రాజేశ్వరి, చింతం మంజుల, చింతం రేవంత్, సూత్రపు సునీత, కోమటి కీర్తన, సుంకరనేని సుధీర్‌కుమార్, సుంకరనేని సుప్రియ, పెద్దపెల్లి రజిత, తదితర మహిళలతో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళలు పాల్గొన్నారు.




## పెద్ది గెలుపే అభివృద్ధికి మలుపు



**నర్సంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త**

పెద్ది గెలుపే అభివృద్ధికి మలుపు అని పట్టణంలోని 10వ వార్డులో ముమ్మరంగా ప్రచారం కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు నిర్వహించారు. ప్రతి గడప గడపకు వెళ్లి పెద్ది సుదర్శన్ రెడ్డి చేసినటువంటి అభివృద్ధి పనులను వివరిస్తూ ఓటు అడిగిన బిఆర్ఎస్ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లగానే అశేష ప్రజా స్పందన లభించడం జరుగుతుందన్నారు. అభివృద్ధిని చూసి ఓటు వేస్తామని చెప్పి కేసీఆర్ నాయకత్వంలో పెద్ది సుదర్శన్ రెడ్డి యొక్క విజన్‌తో ముందుకు పోవడంతో మన నియోజకవర్గంతో పాటు మన వార్డు కూడా అభివృద్ధి దిశగా పోతున్నందున తప్పకుండా ఈ సారి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకుఉ ఎదురబోయిన రామస్వామి, మామిడాల భిక్షపతి, పస్తం స్వామి, పస్తం కృష్ణ, శెర్ల శ్రీనివాస్, వల్లాల జనార్ధన్, నాగిశెట్టి ప్రవీణ్, అరేపల్లి బాబు, పస్తం హనుమంతు, పస్తం రాము, గ్యార శ్రీకాంత్, కట్ల ప్రశాంత్, ముస్కు రాజేందర్, మద్దెల రాజు, శీలం శ్రీను, శ్రీరామోజు రాము, అరపెల్లి కిరణ్, అరపెల్లి క్రిష్ణ, మారపెల్లి అశోక్, పస్తం అకాష్, మల్యాల శ్రీను, సాన శేఖర్, గుగులోతు గనేష్, శీలం రాజు తదితరులు పాల్గొన్నారు.

## కారు జోరుతో వరుసగా చేరికలు



**ఖానాపురం, నవంబర్ 2, ప్రభాతవార్త**

నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ఖానాపురం గ్రామ యువకులు పని చేస్తామంటున్నారు. గురువారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు మైల ఏకాంబరం, యూత్ నాయకులు కామాని ప్రకాష్, రావుల అనిల్, కోలరాజు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా వారికి జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణు కృష్ణ, సోషల్ మీడియా మండల కన్వీనర్ దాసరి రమేష్, వార్డు సభ్యులు ఉప్పు రాజు, గంగాపురం రాజు, గౌడ సంఘం అధ్యక్షులు గంగాపురం రమేష్, ఎన్నికల యూత్ ఇన్చార్జిలు వడ్డే వెంకటేష్, గంగాపురం అనిల్, చెన్నూరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కంచుకోట తిమ్మరాయిని పహాడ్

**చెన్నారావుపేట, నవంబర్ 2, ప్రభాతవార్త**

ఇప్పుడైనా ఎప్పటికైనా తిమ్మరాయునిపహాడ్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా నిలుస్తుందని ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జయరాజ్ అన్నారు. గ్రామంలో కాంగ్రెస్ నుండి టిఆర్ఎస్‌లో భారీగా చేరారని ఆ పార్టీ నాయకులు చెప్పడం సరికాదన్నారు. తాము ఎల్లప్పుడు కాంగ్రెస్ అభ్యర్థి దొంతి వెంటే ఉండి ఆయన గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. అధికార బిఆర్ఎస్ మా గ్రామానికి చేసిన అభివృద్ధి ఏమి లేదని మా గ్రామంలో ఓట్లు అడిగే నైతిక హక్కు బిఆర్ఎస్ వారికి లేదని అన్నారు. ఎవరు ఎన్ని జిమ్మికులు చేసిన తియ్యరయుని పహాడ్ గ్రామం కాంగ్రెస్ అడ్డా అని అన్నారు. ఈ కార్యక్రమంలో జ్యాన్సేన్స్, నిజాం, దేవా దానయ్య తమాసు, రాయన్న, జోజి, బాబు, రషీద్, నవీన్, మంద నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

# సమస్యాత్మక గ్రామాల్లో పటిష్ట భద్రత

**-అటవీ గ్రామాల్లో ఎన్నికల పట్ల యువకులకు అవగాహన**

**-పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పోలీసు అధికారులు**

మేడారం, ప్రభాతవార్త :

ఏజెన్సీ ప్రాంతంలో గల సమస్యాత్మక గ్రామాల్లో పటిష్ట భద్రత ఏర్పాట్లు ఉంటాయని ఎన్నికల పోలీసు ప్రత్యేకాధికారి అసిస్టెంట్ కమాండెంట్ వర్గీస్, ములుగు డీఎస్పీ రవీందర్ అన్నారు. మండలంలోని కాల్వపల్లి, బయ్యక్కపేట గ్రామాలను పోలీసు అదికారులు ప్రత్యేక బలగాలతో గురువారం సందర్శించారు. బయ్యక్కపేట గ్రామంలో మొదటగా సందర్శించి గ్రామాల్లోని యువకులతో మాట్లాడారు. ఇక్కడ యువకులు బాగా ఉన్నారని, ఉన్నత చదువులు చదివినట్లుగా కనిపిస్తున్నారని అన్నారు. ఇప్పుడు నిర్వహించే ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును సజావుగా వినియోగించుకునే విధంగా మీరు అవగాహన కల్పించాలని అన్నారు. అటవీ గ్రామాల్లో ఎన్నికల పట్ల యువకులు అవగాహన కల్పించుకుని మీ తల్లిదండ్రులకు ఇంటి పక్కన వాళ్లకు అవగాహన కల్పించినట్లు అయితే ప్రశాంతంగా ఉంటుందన్నారు. అంతేకాకుండా బయ్యక్కపేట గ్రామం రెండు విధాలుగా ఉంటుందని సీఐ శంకర్, ఎస్సై ఓంకార్‌యాదవ్ అధికారుల దృష్టికి తెచ్చారు. గ్రామపరంగా ములుగు జిల్లా, తాడ్వాయి మండలానికి చెందును. భూములేమో భూపాలపల్లి సరిహద్దుల్లోనివి అని చెప్పగానే ఆశ్చర్యపోయారు. ఇదే మండలం రంగాపురం, ఎస్సీ కాలనీ సైతం ఇదే విధంగా ఉంటుందన్నారు. అనంతరం కాల్వపల్లి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో ఆశ్రమ



స్కూల్‌ను ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను తనిఖీ చేశారు. ఆ తరువాత బొడ్రాయి వద్ద నుండి అన్ని వీధి రోడ్లను పరిశీలించి రోడ్ల అభివృద్ధి పనులు ఈ మధ్యనే చేసినట్లుగా ఉన్నాయన్నారు. ఎలాంటి గొడవలు లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు దోహదపడాలన్నారు. జడ్పీచైర్‌పర్సన్ ఇదే గ్రామం అయినందున అందరూ ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు డీఎస్పీ రవీందర్, సీఐ శంకర్, ఎస్సై ఓంకార్ యాదవ్, సీఆర్‌పీ పోలీసులు, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

## గర్భిణి స్త్రీలు పోషక ఆహారం తీసుకోవాలి

**-ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ అభినవ్**



కన్నాయిగూడెం ప్రభాతవార్త:

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ అభినవ్ గర్భిణీ మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అలాగే గర్భిణీ మహిళలకి న్యూట్రిషన్ కిట్స్ అందజేశారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అభినవ్ గర్భిణి మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ..గర్భిణీ మహిళలు తప్పకుండా న్యూట్రీషన్ కిట్స్‌ను ఆహారంగా తీసుకోవాలని అన్నారు. అలాగే ప్రతి నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. మంచి ఆహారం తీసుకోవడం వలన ఎనీమియా వ్యాధి భారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చుని అన్నారు. అలాగే గర్భిణి మహిళలు పౌష్టికాహారమైన ఆహారాన్ని తీపుకోవడం వలన పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా జన్మిస్తాడని అన్నారు,. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మీపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం

**-బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జెల్లాల కొమరయ్య**



గోవిందరావుపేట ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి బడే నాగజ్యోతి విజయం ఖాయమని, లక్ష్మీపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు జెల్లాల కొమురయ్య, సర్పంచ్ స్వాతివాగా అన్నారు. లక్ష్మీపురం గ్రామంలో మండల కమిటీ ఆదేశానుసారం గ్రామ కమిటీ అధ్యక్షుడు జెల్లాల కొమ్మురయ్య ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి తెలుపుతూ ప్రతి ఇంటికి అందిన సంక్షేమ పథకాల వివరిస్తూ, అభివృద్ధి చెందాలంటే ములుగు నియోజకవర్గంలో మన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతికి ఓటు వేసి గెలిపించాలని కొమరయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వాతి వాగా, మండల ఉపాధ్యక్షులు జి. రామకృష్ణ, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్, సీనియర్ నాయకులు బోదబోయిన ముత్తయ్య, జి రమేష్, ఈక రామారావు, జి సాంబయ్య, టి సమ్మయ్య, రామకృష్ణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపి నుండి బిఆర్ఎస్‌లోకి పలువురు చేరిక

ఐనవోలు,ప్రభాతవార్త

మండలంలోని ఒంటిమామిడిపల్లి,కక్కిరాలపల్లి గ్రామాల నుండి 30మంది బిజెపి కార్యకర్తలు వర్ధన్నపేట ఎమెమ్మెల్యే అరూరి రమేష్ సమక్షంలో గురువారం ఐనవోలు సమీపంలో గల శ్రీమల్లికార్జునస్వామి ఫంక్షన్‌హాల్‌లో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్న బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని అన్నారు.ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉండడమే కాకుండా వారిని కడుపులో పెట్టుకుని కాపాడుకుంటుందన్నారు.అందరం కలిసి కట్టుగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.పార్టీలో చేరిన వారిలో పొన్నాల శంకర్,పెండ్లి నాగరాజు,రాజ్‌కుమార్,రఘుపతి,ముస్కు అజయ్,పైండ్ల రాజు,పొన్నం రాజు,కౌశిక్,శ్రీకాంత్,నరేష్, అమీర్‌పాషా,అక్బర్, రషీద్ తదితరులు ఉన్నారు.కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు,ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు,జడ్పీ కో-ఆప్షన్‌మెంబర్ ఉస్మాన్‌అలీ,వైస్ ఎంపీపీ తంపుల మోహన్,మండల పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి శంకర్‌రెడ్డి,మండల రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్ మునిగాల సమ్మయ్య,మండల కోఆప్షన్‌మెంబర్

గుంషావలి,నందనం,దర్గా సొసైటీ వైస్ చైర్మన్లు తక్కలపల్లి చందర్‌రావు,బాబు,మండల నాయకులు మజ్జిగ జైపాల్,మండల ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్,ఎస్సీ సెల్‌అధ్యక్షులు దుప్పెల్లి కొమురయ్య,బిసి సెల్ అధ్యక్షులు సింగారపు విజయ్‌భాస్కర్,మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్బాస్‌అలీ,యూత్ అధ్యక్షులు మరుపట్ల నరేష్,సోషల్ మీడియాఅధ్యక్షుడు గూబ అరుణ్‌కుమార్,ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్రమోదీ నాయకత్వంలో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రాభోతుంది

ప్రభాతవార్తప్రతినిధి- బాలసముద్రం:

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పశ్చిమ నియోజకవర్గం జీడబ్ల్యూంఎసీ ఐదవ డివిజన్, 52వ డివిజన్లలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రావు పద్మ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ నగర అభివృద్ధి బిజెపి సర్కారుతోనే సాధ్యమన్నారు. నరేంద్రమోదీ నాయకత్వంలో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాభోతుందన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలతో రానున్న కాలంలో మరింత అభివృద్ధి జరగబోతుందన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ రాజేశ్వరరావు, స్థానిక కార్పొరేటర్ చాడ స్వాతి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు కొలను సంతోష్‌రెడ్డి, దేశిని సదానందంగౌడ్, నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారాయణ, బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పండ్లతోటల పెంపకంపై అవగాహన సదస్సు

**-నాబార్డు వారి సహకారంతో**

**టైలరింగ్ యూనిట్ ప్రారంభం**



గోవిందరావుపేట ప్రభాతవార్త:

నాబార్డు వారి సహకారంతో వనసమాఖ్య సంస్థ ఆధ్వర్యంలో పండ్ల తోటల పెంపకంపై అవగాహన సదస్సు నిర్వహించి, నాబార్డ్ సహకారంతో కన్నేపల్లి గ్రామంలో పాడి పశువుల యూనిట్స్, టైలరింగ్ యూనిట్‌ని నాబార్డ్ అధికారులు ఏజీఎం స్వాతి తివారి, డిడియం రవి ప్రారంభించి, మాతోటలను నాబార్డ్ అధికారులు, గోవిందరావుపేట మండల పరిధిలో రంగాపూర్, తాడ్వాయి మండలంలో మేడారం, నార్లాపూర్, గ్రామాలను సందర్శించి, గిరిజన రైతులకు పండ్లతోటల పెంపకంపై సలహాలు, సూజలను ఇచ్చారు. అనంతరం వనసమాఖ్య పసర కార్యాలయంలోని కార్యక్రమంలో నిర్వహిస్తున్న పలు రికార్డులును తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనసమాఖ్య సీఈవో శ్రీనివాసులు, కోఆర్డినేటర్ రమేష్, లీడర్లు రైతులు పాల్గొన్నారు.

## గుత్తికోయ గూడెంలో బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం

గోవిందరావుపేట ప్రభాతవార్త:

మండలంలోని మచ్చాపూర్ అడవిలో ఉన్న గుత్తి కోయగూడాలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పులసం పురుషోత్తం, పిన్నింటి మధుసూదన్ రెడ్డి, గుమ్మడి ప్రసాద్‌ల నాయకత్వంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గురువారం కలిసి వారి సమస్యలను విని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, స్థానిక నాయకులతో కలిసి చెప్పటం జరిగింది. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, మలుగు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగ జ్యోతిని మీరు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అందుకు వాళ్లు స్పందిస్తూ తప్పకుండా నాగజ్యోతిని గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిన్నింటి మధుసూదన్ రెడ్డి, గుమ్మడి ప్రసాద్, పున్నమ్మ అజయ్, కానుగుల కృష్ణ, లంకల రమేష్, యలవర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట

మరిపెడ, నవంబర్02, ప్రభాతవార్త

దివ్యాంగుల సంక్షేమానికి సిఎం కేసిఆర్ పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారనిడోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలోని భార్గవ్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ వికలాంగుల సహకార సంస్థచైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసు దేవరెడ్డితో కలసి మాట్లాడుతూ.. పక్క రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలోనేదివ్యాంగులకు పెన్షన్లు



అధికంగా అందుతున్నాయన్నారు. రిజర్వేషన్‌ను సైతం 3శాతం నుండి 5శాతానికిపెంచిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఇతర పార్టీలు దిగజారుడు రాజకీయాలకు పాల్పడు తున్నారని వారికి దివ్యాంగులు తగిన బుద్ధిచెప్పి బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాల న్నారు.అనంతరం దివ్యాం గులతో కలసి ఎమ్మెల్యే రెడ్యానాయక్ భోజనం చేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాల యసంస్థ చైర్మన్ గుడి పూడి నవీన్‌రావు, మున్సిపల్ చైర్ పర్సన్ సింధూర కుమారి, ఏడు మండ లాల ఎంపిపిలు, జెడ్పిటిసిలు, చైర్మన్లు, పార్టీ అధ్యక్షులు, సర్పం చ్‌లు, ఎంపి టిసిలు, పార్టీముఖ్య నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో స్వచ్ఛమైన పాలన అందిస్తాం

గూడూరు, నవంబర్ 2, ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి :**

రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే అవినీతి రహితంగా స్వచ్ఛమైన పాలన అందిస్తామని, అభివృద్ధి పేరుతో ప్రజల సొమ్ము దోచుకుంటున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధం కావాలని బిజెపి రాష్ట్ర నాయకుడు, మాజీ మంత్రి, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. బిజెపి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానికుడైన మానుకోట బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి జాటోతు హుసేన్ నాయక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. రాష్ట్రంలో పదేళ్లుగా అధికారంలో ఉన్న కెసిఆర్ ప్రభుత్వం ఉద్యమ కాలంలో ప్రజలకిచ్చిన హామీలను గాలికొదిలేసిందని ఆరోపించారు. 'ఇంత వరకు రాష్ట్రంలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు.. డబుల్ బెడ్‌రూంల జాడలేదు.. నిరుద్యోగులకు భృతి మాట మరచిపోయారు.. .రైతు రుణ మాఫీ పేరుతో వంచించారు... దళితులకు మూడెకరాల భూమి ఇవ్వలేదు... ఇవన్నీ ఇవ్వని కెసిఆర్‌కు మళ్లీ ఓటెందుకు వేయాలో ఓట్ల కోసం వచ్చే బిఆర్ఎస్ నాయ కులను ప్రజలు నిలదీయాలి' అని ఈటెల అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇస్తున్న నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేస్తున్న కెసిఆర్ సొమ్మొకడిది..సోకొకడిది అన్నట్లుగా గొప్పలు చెప్పుకుంటున్నాడని విమర్శించారు. పేదల కొరకే సిఎంను అయ్యానని చెప్పుకుంటున్న కెసిఆర్ ఆ పేదలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు కట్టడానికి వేల కోట్లు వెచ్చించామని గొప్పలు పోతున్న ప్రభుత్వానికి పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టివ్వడానికి నిధులు లేకుండా పోయాయా అని ప్రశ్నించారు.



గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసి నిధులు లేక బిల్లులు రాక రెండేళ్లుగా ఇబ్బందులు పడుతున్న సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎంపిపిలు, జెడ్పీటీసీలు ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. సంక్షేమ పథకాల పేరుతో పేదలను ఆదు కుంటున్నామని ఒకవైపు చెపు తున్న కెసిఆర్ రాష్ట్రంలో మద్యం ఏరుల్లా పారిస్తున్నారన్నారు. బెల్టుల్లకు తలుపులు తెరిచి డబ్బులు రాబట్టారని అన్నారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఇటు మద్యం డబ్బులు, అటు రాజధానిలో భూములు అమ్మ కాలతో సమకూరిన సుమారు రూ.14 వేల కోట్ల నిధులను విడుదల చేసి పని దాటించుకున్నారని అన్నారు. రాష్ట్రంలో మద్యం అమ్మకపోతే ఖజానాలో కాసులు లేని పరిస్థితి ఉందని, ప్రతి 250 జనాభాకు ఒక మద్యం బెల్టు షాపు చొప్పున గ్రామాలు కళకళలాడుతన్నాయని విమర్శించారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పేరుతో యేటా రూ.2500 కోట్లు వెచ్చిస్తున్న ప్రభుత్వం మద్యం అమ్మకాల ద్వారా ఏటా రూ.45వేల కోట్లు ప్రజల నుండి సొమ్ము చేసుకుంటున్నదన్నారు. దేశంలో ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో మచ్చలేని స్వచ్ఛమైన పాలనను అందిస్తున్న బిజెపి రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఇక్కడ కూడా అదే రకమైన సువరిపాలన అందిస్తుందన్నారు. పేదలకు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందివ్వడానికి ఎంత వరకైనా వెచ్చిస్తుందన్నారు. మహిళాసంఘాలకు ప్రభుత్వం బకాయి పడి ఉన్న రూ.4250 కోట్లు వెంటనే విడుదల చేసి ప్రతి మూడ మాసాలకొకసారి వడ్డీ లేని రుణాలందిస్తామన్నారు. రైతులు పండించిన పంటలను కొనుగోలు కేంద్రాల ద్వారా తరుగు పేర దోపిడి లేకుండా ప్రభుత్వం ఖరీదు చేసేలా చర్యలు చేపడతామన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను కూడా నమ్మొద్దని ఆ పార్టీకి ఓటేస్తే బిఆర్ఎస్‌కు ఓటేసినట్లేనని అన్నారు. 2018 పరిస్థితే పునరావృతమవుతుందన్నారు. ఈ సభలో హుసేన్‌నాయక్, బిజెపి జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌రావు, అశోక్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మోతీలాల్, జిల్లా ఉపాధ్య క్షుడు సురేందర్, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు రాంబాబు, రాచకొండ కొమురయ్య, వేవ సీతయ్య, మాజీ జెడ్పీటీసీ ధర్మారెడ్డి, సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఈటెలకు బిజెపి నాయకుల ఘన స్వాగతం**

బిజెపి ఆధ్వర్యంలో డోర్నకల్ నియోజకవర్గంలోని నర్సింహులపేట, మానుకోట నియోజకవర్గంలోని గూడూరులో గురువారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొనేందుకు విచ్చేసిన ఈటెల రాజేందర్‌కు బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. మధ్యాహ్నం 12.30 గంటలకు హెలికాప్టర్ ద్వారా గూడూరుకు చేరుకున్న ఈటెలకు మానుకోట బిజెపి అభ్యర్థి హుసేన్‌నాయక్‌తో పాటు ఆ పార్టీ జిల్లా నాయకులు స్వాగతం పలికారు. అక్కడి నుండి రోడ్డు మార్గాన నర్సింహులపేటకు తరలివెళ్లిన రాజేందర్ అక్కడి బహిరంగసభలో పాల్గొని తిరిగి గూడూరుకు సాయంత్రం నాలుగు గంటలకు చేరుకొని ఇక్కడి బహిరంగసభలో పాల్గొన్నారు. అయితే తిరుగు ప్రయాణం ఆలస్యం కావడంతో హెలికాప్టర్ వెళ్లిపోగా రాజేందర్ రోడ్డు మార్గానే తిరిగి హైదరాబాద్ వెళ్లారు.

# నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతా

**- గత ప్రభుత్వాలు సాధించని అభివృద్ధిని సాధించాం**

నర్సంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త

నర్సంపేట నియోజకవర్గంలో గత పాలకులు చేయని ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేసి అభివృద్ధిలో ముందుకు సాగుతున్నామని ఇక ముందు కూడా కొనసాగే అభివృద్ధికి సహ కరించాలని నర్సంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం గురిజాల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్య కర్తలచే ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ మనది ప్రజల పార్టీ. ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి సంక్షేమంపై పేటెంట్ రైట్ ఉంది. ఒక్క బీఆర్ఎస్‌కు మాత్రమే నర్సంపేటను ఇంత వరకు ఏలిన వారు పదవులు పొంది స్వంత పనులు చేసుకున్నారే తప్ప ఈ ప్రాంత ప్రజల బాగోగుల గురించి ఏనాడు ఆలోచించలేదు. నియో జక వర్గంలో ఏం పనులు చేశారని ఓట్లు అడుగుతున్నారు. అనే ప్రశ్నకు వారి దగ్గర సరైన సమా ధానం లేదు. నేను వచ్చాక అభి వృద్ధిలో గతంలో పోలిస్తే మార్పు స్పష్టంగా కనిపిస్తుంది.



ఈ విష యంపై ప్రతిపక్షాలు చర్చకు సిద్ధమా అన్నారు. వారికి సాగునీటిపై అవగాహన లేదు. సంక్షేమ గురించి తెలిసే ప్రసక్తే లేదు. రాజకీయ ఘర్షణ పూర్తి వాతావరణం సృష్టించి ప్రజలను రెచ్చగొడుతూ పబ్బం గడపడం తప్పవని మీద పట్టులేని నాయకత్వం పట్టులేని నాయ కత్వం వారిదన్నారు. ఇన్నేళ్ల కాంగ్రెస్ చరిత్రలో కూడా ఇంకా వెనుకబాటు ఉందంటే 60 యేండ్లలో వీళ్ల చేసిన ప్రగతి ఏంటో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఈ సన్నాహక సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు ఎంపిపి, జడ్పిటిసి సభ్యులు క్లస్టర్ బాధ్యులు, స్థానిక సర్పంచ్, ఎంపిటిసి, గ్రామ పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు, ప్రజాప్రతి నిధులు, స్థానిక నాయకత్వం పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణకు వేళాయె

**- నేటి నుంచి 10 వరకు స్వీకరణ**

**- 13న పరిశీలన**

**- 15న ఉపసంహరణ**

**- 30న పోలింగ్**

**- ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాట్లు పూర్తి**

పరకాల- ప్రభాతవార్త:




శాసనసభ ఎన్నికల ప్రక్రియలో అభ్యర్థులు పోటీ చేసేందుకు నామినేషన్లు సమర్పించే కీలక ఘట్టం శుక్రవారం(నేటి) నుంచి శ్రీకారం చుట్టుకుంటోంది. అభ్యర్థుల నుంచి వీటిని స్వీకరించేందుకు ఎన్నికల అధికారులు సర్వసం సిద్ధం చేశారు. పరకాల ఆర్డీవో కార్యాలయంలో పోటీ చేసే అభ్యర్థుల నుంచి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులు స్వీకరించనున్నారు. ఈ ప్రక్రియ ఈ నెల 10వ తేది వరకు కొనసాగనుంది. ప్రతి రోజు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. 10వ తేదిన మధ్యాహ్నంతో నామినేషన్ల గడువు ముగుస్తుంది. 13న పరిశీలించి, సరైన పత్రాలు లేని వాటిని తిరస్కరిస్తారు. కాగా డిసెంబర్ 3న శాసనసభ ఎన్నికలు నిర్వహించ నున్నారు. ఇక పోటీలో నిల్చునే అభ్యర్థులు ముహూర్తాలు చేసుకొనిమరి... నామినేషన్ పత్రాలు సమర్పించే పనిలో నిమగ్నమయ్యారు. పరకాల నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి 9వ తేదిన మంచి ముహూర్తం ఉందన్న కారణంతో ఆ రోజు నామినేషన్ వేయనున్నారు. కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు రేవూరి ప్రకాష్‌రెడ్డి, డా.కాళీప్రసాద్‌కూడా అదేరోజు వేసేందుకు సిద్ధమవుతున్నారు.

# రాజకీయంలో చల్లా ది లీడర్...!

**-రాజీపడని మనస్తత్వం ఆయన నైజం**

**-మూడోసారి ఎన్నికల బరిలో ధర్మారెడ్డి**

(పరకాల- ప్రభాతవార్త)



ఆయన తొమ్మిదిన్నర ఏళ్ల పాటు పరకాల నియోజక వర్గానికి ఎమ్మెల్యేగా పని చేస్తు న్నారు. రాజీపడని మనస్తత్వం ఆయన నైజం. చిన్నతనం నుంచే ప్రజాసేవ చేయాలన్న పట్టు దలతో రాజకీయాల్లో కూడా లీడర్‌గా కొనసా గుతున్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ముక్కుసూటిగా మాట్లాడే ఆయన రాజకీయాల్లో ఎలా రాణిస్తారని ఆనాడు ప్రశ్నించిన వారే నేడు ఆయన మంచితనమే ఎన్నికల్లో గెలుపునకు బాట వేస్తుందని వ్యాఖ్యానిస్తున్నారు.ప్రజాసేవ చేయాలన్న తలంపుతో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన చల్లా ధర్మారెడ్డి తనదైన శైలిలో అందరి మన్ననలను పొందుతూ నేటి సమకాలీన రాజకీయాలలో కూడా రాణిస్తున్నారు.పరకాల నియోజకవర్గం నుంచి రెండు పర్యాయాలు గెలిచిన రికార్డును ఆయన బొచ్చు సమ్మయ్య, ఒంటేరు జయపాల్ తర్వాత దక్కించుకున్నారు.2014లో టీడీపీ పార్టీ తరపున పరకాల నియోజకవర్గ అభ్యర్థిగా బరిలో దిగి ముద్దసాని సహోదర్ రెడ్డి పై దాదాపు 15వేల పై చిలుకు ఓట్లతో ఘన విజయం సాధించారు.2018లో టిఆర్ఎస్ నుంచి మళ్లీ టికెట్ పొంది కాంగ్రెస్ అభ్యర్థి కొండా సురేఖ పై 40వేల పై చిలుకు ఓట్ల తేడాతో విజయం దక్కించుకున్నారు.ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు.మూడోసారి ఎన్నికల బరిలో దిగుతున్న చల్లాను విజయం వరించాలని స్థానిక ప్రజలు సర్వత్రా కోరుకుంటున్నారు.

# మండలాన్ని సందర్శించిన ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ

వేలేరు నవంబర్ 2 ప్రభాతవార్త:

శిక్షణలో భాగంగా ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ ఐఎఎస్ వేలేరు మండలాన్ని గురువారం సందర్శించారు. సందర్శనలో బాగంగా శాలపల్లి గ్రామ నర్సరీ, శ్మశానవాటిక, సోడశపల్లి పల్లెప్రకృతి వనంలను పరిశీలించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో వేలేరు ఎంపిడిఓ లక్ష్మిప్రసన్న, ఎంపిఓ విమల, ఆయా గ్రామాల కార్య దర్శులు, టెక్నికల్ అసిస్టెంట్, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష మెజారిటీయే లక్ష్యంగా...

## బీఆర్ఎస్ పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ప్రచారం

నడికూడ,ప్రభాతవార్త:



లక్ష మెజారిటీయే లక్ష్యంగా పరకాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి గ్రామాల్లో ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు.పరకాల నియోజక వర్గంలోని 1వ బూత్ నడికూడ మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామం నుండి ప్రచారాన్ని సాగించారు.గ్రామంలోని ఆంజనే యస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సు లు తీసుకున్నారు.అనంతరం వెంకటేశ్వర్లపల్లి, నార్లాపూర్,చర్లపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయా గ్రామాల్లో చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు,పేద ప్రజలకు అందే విదంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిం దన్నారు. మేనిఫెస్టోలో లేని పథకాలను కూడా సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. 200 రూపాయలు ఉన్న పెన్షన్‌ను 2 వేలు చేయడం జరిగింది ఇది ఎన్నికల తర్వాత 2 వేల నుండి 3 వేల రూపాయలు 5 సంవత్స రాలలో 5 వేలు అవుతుందన్నారు.రైతు పెట్టుబడి సాయం 10 వేల రూపాయలు 16 వేలు అవుతుం దన్నారు.రైతు భీమా ద్వారా రైతులకు 5 లక్షలు.రైతు భీమా మాదిరిగా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికి కూడా 5 లక్షల భీమా,వచ్చే మార్చి నుంచి సన్న బియ్యం,అలాగే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతీ మహిళకు 3 వేల రూపాలయల జీవన బృతి.మానిఫెస్టోలో ఉన్న ప్రతీ హామీలను సీఎం కేసీఆర్ నెరవేర్చబోతున్నారన్నారు.400 వందల రూపాలయలకే గ్యాస్ సిలిండర్.ఆరోగ్య భీమా కింద 15 లక్షలు,అసైన్‌మెంట్ భూములకు పట్టాలు ఇచ్చి వారికి కూడా రైతు బందు.రైతు భీమా ఇవ్వడం జరుగుతుందన్నారు.ఎన్నడూ లేని విదంగా మైనార్టీ బందు,బీసీ బందు ఇస్తున్నామన్నారు.అలాగే గృహలక్ష్మి పథకం లబ్దిదారులకు వచ్చే డిసెంబర్ 5 నుండి 15వ తేదీ మద్యలో బిల్లులు వస్తాయన్నారు. స్లాప్‌లు వేసుకుంటే వారికి రెండు బిల్లులు ఒకే సారి ఇప్పిస్తానని ఇండ్లు రాని ప్రతి ఒక్కరికి ఇండ్లు వస్తాయని తెలిపారు. అదేవిదంగా కాకతీయ మెగా టెక్స్‌టైల్‌లో ప్రతీ గ్రామంలో 40 మంది యువతకు ఉద్యోగాలు లభిస్తాయని.అదేవిదంగా కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలకు కూడా ద్వారా ఉద్యోగాలు లభిస్తాయన్నారు ఇక పరకాల కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాశ్‌రెడ్డి నర్స ంపేటలో రెండు సార్లు ఓడిపోయారని వరంగల్‌లో కూడా ఓడిపోయారని రేవంత్ రెడ్డి మాటలు నమ్మి వచ్చాడని పరకాలలో అవకాశం దొరకదని మాట్లాడారు.ప్రజలు కాంగ్రేస్ మోసపూరిత మాటలు నమ్మవద్దన్నారు.ఇక బీజేపి నాయకుడు కాళీప్రసాద్ కాళీ అయిపోయాడని అన్నారు.బీజేపి ప్రభుత్వం ఇచ్చన హామీలు నెరవేర్చడం లేదని బీజేపి ప్రభుత్వంలో అన్ని ధరలు పెరిగాయన్నారు.గ్రామాల్లోకి వస్తే వారిని నిలదీయాలన్నారు.తెలంగాణలో మళ్ళీ కేసీఆర్ వస్తేనే ప్రస్తుతం ఉన్న పథకాలు పెరుగుతాయని ఈ సారి కూడా కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటితో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయ కులు ,గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిదులు, బారీ సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అవినీతి రహిత పాలన కోసం హస్తం గుర్తుకు ఓటు వేయండి

## -పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి

సుబేదారి- హన్మకొండ:



అవినీతి రహిత పాలన కోసం హస్తం గుర్తుకు ఓటు వేయండి అని పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.మన పిల్లల భవిష్యత్తు కోసం,కబ్జాలు లేని నగరం కోసం,దౌర్జన్యం లేని పాలన కోసం వరద ముంపు లేని వరంగల్ పశ్చిమ కోసం కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని హన్మకొండ 54వ డివిజన్ ప్రజాదీవెన పాదయాత్రలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.ప్రజాదీవెన పాదయాత్ర పాత ఆర్‌టిఏ ఆఫీస్ దగ్గర నుండి ప్రారంభమై టీవీ9 ఆఫీస్, సాయినగర్, ప్రేమ్‌నగర్, స్వామి గణపతి టెంపుల్ మీదుగా సాగి పోచమ్మకుంట వద్ద ముగిసింది.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ నగరం బిఆర్ఎస్ పాలనలో 20 ఏళ్లు వెనక్కి వెళ్లింది అన్నారు.కేసీఆర్ ఇస్తానన్న నిధుల్లో ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని అన్నారు.వరంగల్ నగర అభివృద్ధి చేయాల్సి న నిధుల్లో 30 శాతం కమీషన్ ఇస్తూ కార్పొరేట్ వ్యవస్థకు కాంట్రాక్టర్లకు అప్పనంగా అప్ప చెబుతున్నారని అన్నారు.ఈ ప్రాంతంలో అధికార బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువ కులను, విద్యార్థులను డ్రగ్స్ గంజాయి వ్యసనానికి బానిసలుగా చేసి విచ్చల విడిగా మత్తు పదార్థాలు అమ్మ కాలను పెంచి పోషిస్తున్నార న్నారు. నేను గెలిచినా వెంటనే నగరంలో పేరుకు పోయిన డ్రగ్స్ మాఫీయాను సమూ లంగా నిర్మూలించేందుకు సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.కట్టించి పక్కకు పెట్టిన డబల్ బెడ్



రూమ్ ఇండ్లను నేను గెలిచిన మరుక్షణమే అర్హులైన పేద ప్రజలకు పంపిణీ చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొండుక ప్రదీప్ కుమార్, వరంగల్ పార్లమెంట్ అబ్జర్వర్ రవీంద్ర ఉత్తరావు దాల్వి, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, టిపిసిసి అధికార ప్రతినిధి కూచన రవళి, కూర వెంకట్, గుంటి స్వప్న, వరుణ్ గౌడ్, నల్ల సత్యనారాయణ, సిరబోయిన సతీష్, నిఖిల్ కుమార్, శ్యాం, డి సుమన్, డి మహేష్, సిహెచ్.ప్రశాంత్, రాజిరెడ్డి, రమేష్, సునీల్, రహీమున్నిసా బేగ, విష్ణువర్ధన్, గోదా రెడ్డి, బంక సరళ, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ పులి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# జోరందుకున్న బీఆర్ఎస్ ప్రచారం

## అభివృద్ధికి బిఆర్‌స్‌తో పని చేస్తా: మాజీమంత్రి ఇనగాల పెద్దిరెడ్డి

## మీ ఆశార్వాదం బలంతో మళ్లీ గెలుస్తా: ఎమ్మెల్యే సతీష్



ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్

మండల పరిధిలో బిఆర్ఎస్ పార్టీ ప్రచారం జోరు అందుతుంది. గురు వారం మండల పార్టీ అధ్యక్షులు మార్నాటి మహేంధర్ రెడ్డి ఆధ్వర్యంలో గద్దల బండ పంచముఖ ఆంజనేయ స్వామి ప్రత్యేక అనం తరం కొప్పూరు గ్రామం లో టిఆర్ఎస్ ప్రచారానికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి స్థానిక ఎమ్మెల్యే సతీష్ వావు జెడ్పి చైర్మన్ సుధీర్ ముఖ్యఅతిథిగా పాల్గొని అనంతరం సతీష్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వాల కంటే టిఆర్ఎస్ పార్టీ అన్ని గ్రామాలలో అభివృద్ధి పరిచిందని భవిష్యత్తులో కూడా అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందంజలో కేసీఆర్ మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడూ ముచ్చటగా మూడోసారి టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని సతీష్ నేను మండల అభివృద్ధిక కృషి చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అంతా రమేష్ జెడ్పిటిసి వంగర వి స్థానిక సర్పంచ్ గద్ద రాజమణి సమ్మయ్య సీనియర్ టిఆర్ఎస్ కార్యకర్తలు షరీష్ ఉద్దీన్ నవాబ్ పాషా లాజరస్ తదితర పార్టీ కార్యకర్తలు వివిధ గ్రామాల అధ్యక్షులు సర్పంచ్లు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎరుకల సంఘం గ్రామ అధ్యక్షునిగా పల్లకొండ రమేష్


ఐనవోలు,ప్రభాతవార్త

ఐనవోలు గ్రామ ఎరుకల సంఘం అధ్యక్షునిగా పల్లకొండ రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గురువారం మండల కేంద్రంలో ఎరుకల సంఘం సభ్యులు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆ సంఘం గ్రామ అధ్యక్షునిగా పల్లకొండ రమేష్,ఉప అధ్యక్షునిగా పల్లకొండ రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన పల్లకొండ రమేష్ మాట్లాడుతూ ఎరుకల కులస్తుల సమస ్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.సమావేశంలో పల్లకొండ సురేష్, సోమేశ్వర్,రాజేష్, సమ ్మయ్య,కొమురయ్య,బిక్షపతి,పెద్ద సమ్మయ ్య తదితరులు ఉన్నారు.సమ ్మయ్య, కొమురయ్య, బిక్షపతి,పెద్ద సమ్మయ ్య తదితరులు ఉన్నారు.

# ఓరుగల్లులో రాలుతున్న గులాబి రేకులు

మొదటి పేజి తరువాయి :

అటు కమలం పార్టీలో సైతం ముఖ్య నేతలు పార్టీని వీడుతుండటం, బిఆర్ఎస్, బిజెపి ఒక్కటే అనే సంకేతాలు ప్రజల్లోకి వెళ్లడంతో నేతలంతా ఒక్కొరొక్కరుగా కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు. ముఖ్యంగా వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట, పరకాలలో అధికార పార్టీకి ఎదురే లేదని తమతో సరితూగే నాయకులే లేరని భావించిన అధికార పార్టీ ఎమ్మెల్యేలకు జిల్లా మండల స్థాయి నేతలు షాకుల మీద షాకులు ఇస్తున్నారు. ఇటీవలనే పరకాల నియోజకవర్గంలోని ఆత్మకూరు మండల అధికార పార్టీ జడ్పిటిసి, ఎంపిపి, ఎంపిటిసి, సర్పంచ్, పరకాల ఎంపిపి గులాభి పార్టీని వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇక్కడ కాంగ్రెస్ నుండి పోటి చేస్తున్న రేవూరి ప్రకాష్‌రెడ్డి అధికార పార్టీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి గట్టి పోటీ ఇస్తారనే ప్రచారం జరుగుతుంది. కాగా వర్ధన్నపేట నియోజకవర్గంలో గత రెండు పర్యాయాలుగా జిల్లాలోనే అత్యధిక మెజార్టీతో గెలిచిన అధికార పార్టీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు వర్ధన్నపేట కాంగ్రెస్ టిక్కెట్ దక్కించుకున్న విశ్రాంత ఐపీఎస్ కేఆర్.నాగరాజు బిఆర్ఎస్ ముఖ్య నేతలకు ఆరూరి అనుచరులకు గాలం వేస్తూ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తుండటంతో వరంగల్



ఏనుమాముల మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ పర్వతగిరి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రథన్‌రావుతో పాటు పలువురు ముఖ్య నేతలు బిఆర్ఎస్‌ను వీడి గురువారం కేఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మరికొంత మంది ముఖ్య నేతలు నేడో రేపో హస్తం పార్టీలో చేరనున్నట్లు ప్రచారం జరుగుతుంది. కాగా తెలంగాణ ఉద్యమ నాయకుడిగా బీసీ నేతగా మాస్ ఫాలోయింగ్ ఉన్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌కు షాకిస్తూ హనుమకొండ జిల్లా గ్రంధాలయ చైర్మన్ బిఆర్ఎస్ సీనియర్ నేత అజీజ్‌ఖాన్‌తో పాటు హన్మకొండ, కాజిపేటకు చెందిన ముగ్గురు మాజీ కార్పొరేటర్లు వీరితో పాటు బిఆర్ఎస్ ముఖ్య నేతలు వరంగల్ పశ్చిమ కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వరంగల్ పశ్చిమలో గులాభీ పార్టీకి ఎదురు తిరుగే లేదని, గత మూడు సాదారణ ఎన్నికల్లో, రెండు జరిగిన ఉప ఎన్నికల్లో వినయ్‌భాస్కరే విజయం సాధించి నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఆరో సారి సైతం గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తున్న వినయ్‌భాస్కర్‌కు ముఖ్య అనుచర నాయకులు గులాభి పార్టీని వీడటం పశ్చిమ నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. కాగా ఆయా నియోజకవర్గాల్లోనే కాకుండా భూపాలపల్లి, నర్స ంపేట, ములుగు, మహబూబాబాదర్, డోర్నకల్ నియోజకవర్గాల్లో సైతం ముఖ్య నేతలంతా హస్తం పార్టీవైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఇలాగైతే రాభోయే ఎన్నికల నాటికి గులాభి పార్టీకి గట్టి దెబ్బ తగలనున్నట్లు తెలుస్తోంది. నేతలు ఇటు నుండి అటు, అటు నుండి ఇటు మారిన ఓటర్లు మాత్రం మౌనంగా నిషితంగా పరిశీలిస్తున్నారు. మరి ఓటరు మహాశయులు నవంబర్ 30న ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతారో వేచి చూడాల్సి ంది.




# రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

**- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

**బీఆర్ఎస్,బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిక**

*జనగామ టౌన్, నవంబరు 2 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రం పేరుతో ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ పూర్తిగా దోచుకున్నాడని, రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనగామ మండలం ఓబులకేశ్వాపూర్ గ్రామం నుంచి వివిధ పార్టీల నుంచి గురువారం అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరగా జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా జనగామ మండలం శామీర్‌పేట గ్రామ మాజీ వార్డుసభ్యుడు, బీఆర్ఎస్ మాజీ యూత్ ప్రెసిడెంట్ ఆవుల మహేష్‌యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే



అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు బీఆర్ఎస్ పార్టీ పాలనపై విసుగు చెందారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అభివృద్ధి చెందుతుందని పూర్తి నమ్మకంతో ఉన్నారని అన్నారు. తెలంగాణ ప్రజలు భాగుకోసం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం పేరుతో ప్రాజెక్టు పేరుతో పూర్తిగా దోచుకున్నాడని అన్నారు. రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తంచేశారు. పార్టీలో చేరిన వారిలో బైరగోని సతీష్, సవిడబోయిన శ్యాం, తేలు ఉదయ్, దూసరి ఉదయ్‌సాగర్, జిగిరి మహిపాల్, బీమగాని సాగర్, కావటి శ్రీనివాస్, ముస్త్యాల మహర్షి, యండి.రహీమ్, వంశీ, జేరిపోతుల అక్షయ్‌కుమార్, కోమల్ల నాగార్జున, ముక్కిసూర్యప్రకాష్, మంతపూరి రాకేష్, తుర్కపల్లి అరుణ్‌కుమార్, కొమ్ము వికాస్, గందు రాకేష్, పిన్నింటి ప్రసాద్, యండి.అబ్దుల్ కరీం, యండి.బాబా, ముస్త్యాల కిరణ్, వార్డుసభ్యులు, ముక్క శ్రావణ, మందారం వేణు, తుర్కపల్లి అనిల్, మహేష్, కర్ణాకర్, రాజు, జయప్రకాస్, సాగర్, ప్రవీణ్, కృష్ణప్రసాద్ ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సర్వల నర్సింగరావు, కొత్త కరుణాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ధర్మగోవర్ధన్‌రెడ్డి, బనుక శివరాజ్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ గనిపాక మహేందర్, గ్రామశాఖ అధ్యక్షులు జినుకల రాజు, ఎంపీటీసీ మెరుగు బాలరాజుగౌడ్, కట్టకృష్ణ సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బడికె కృష్ణస్వామి, జెన్నెపల్లి జనార్ధన్‌రెడ్డి, కె.మల్లారెడ్డి, ముస్త్యాల సుదర్శన్, భూపాల్‌రెడ్డి, సిహెచ్.అనిల్, కె.అంజిరెడ్డి. నక్కమల్లేశ్, రెడ్డబోయిన రమేష్, దూసరి ఉప్పలయ్య, జేరిపోతుల శంకరయ్య పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ తనిఖీచేసిన జిల్లా ఎన్నికల అధికారి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జనగామ జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం) గోడౌన్‌ను నెలవారి సాధారణ తనిఖీల్లో భాగంగా గురువారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, సహాయ ఎన్నికల అధికారిణి సుహాసిని, జనగామ రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ లతో కలిసి తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెలా సాధారణ తనిఖీల్లో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేయడం జరిగిందన్నారు. గోడౌన్ ప్రాంగణంలో సీసీటీవీ కెమెరాల పనితీరు, ఫైర్, విద్యుత్ తదితర సౌకర్యాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట ఎన్నికల విభాగం తహసీల్దార్ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో రవీందర్, జనగామ తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ఆరుగ్యారంటీల ప్రచారం

*జనగామ టౌన్, నవంబరు 2 ప్రభాతవార్త :*



జనగామ పట్టణంలోని మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను గురువారం ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా జనగామ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కోడలు కొమ్మూరి దివ్య తోపాటు జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, జనగామ పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ వంగాల కళ్యాణి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిద్దెంకి గ్రామ సర్పంచ్ సుంకరి నిర్మల, జనగామ మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని జయ, మునిబేగం, కుకాట్ల సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్సీసెల్ అధ్యక్షులు నల్ల శ్రీరాములు జన్మదిన వేడుకలు

*దేవరుప్పుల, నవంబరు 2 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనగామ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు జన్మదిన వేడుకలు దేవరుప్పుల మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమక్షంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులు బోనగిరి యాకయ్య, రసూల్, భాస్కరచారి, మురళి, సురేష్, నాగరాజు, ప్రకాష్, తిరుపతిరెడ్డి, మల్లేశ్, సురేష్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మంత్రి సమక్షంలో చెర్వుముందు తండాయువసేన యూత్ చేరిక

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*




కొడకండ్ల మండలంలోని చెర్వుముందు తండాకు చెందిన యువసేన యూత్ సభ్యులు మండలపార్టీ కార్యాలయంలో గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో పార్టీలో చేరగా వారికి మంత్రి దయాకర్‌రావు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీలో కొత్తగా చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల ఎన్నికల ఇన్‌చార్జి భానుకిరణ్, యాకు, సుమన్, కిరణ్, రవి, సుధాకర్, సంతోష్, సంతోష్, రెడ్డి నవీన్, సుమన్, సురేష్, ఉపేందర్, కృష్ణ, గణేష్, అరుణ్, నాయకులు నెహ్రూ నాను, హన్మంతు, నరసింహ, భోజ్యా, కిషన్, కాలు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా కాంగ్రెస్ నాయకుల ప్రచారం

*బచ్చన్నపేట, నవంబరు 2 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలో గురువారం జనగామ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి మద్దతుగా ఆ పార్టీ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చేతిగుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తిచేశారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ స్కీంలు అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగోని బాలకిషన్‌గౌడ్, కోడూరి మహాత్మాచారి, అవదూత శ్రీనివాస్, సందెలరాములు, మిన్నలాపురం సిద్దులు, వడ్డేపల్లి వెంకట్‌రెడ్డి, కొండ సిద్దయ్య, వెంకటేష్, లక్కరు వెంకటేశ్వర్లు, సుధాకర్ పాల్గొన్నారు.

## ఆరుగ్యారంటీలు ఇస్తుంది కాంగ్రెస్

**- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర**

*చిల్పూర్, నవంబరు 2 ప్రభాతవార్త :*



కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటీలు ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. మండలంఒలని శ్రీపతిపల్లి, లింగంపల్లి, కొండాపూర్, వెంకటాద్రిపేట గ్రామాలలో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర గ్రామ ప్రజలు మాట్లాడుతూ నాయకులు ఇప్పటివరుక ఏమీ పట్టించుకోలేదని, మాకు సరైన రోడ్లు, ఇండ్లు, విద్యార్థులకు సరైన పాఠశాలకూడా సరిగా లేదని, ప్రభుత్వ ఆస్పత్రికూడా లేదని, డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని, కొమ్మగుట్టనుంచి డబుల్‌రోడ్డు కావాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం వస్తే మళ్లీ లింగంపల్లి గ్రామాలు పోయే అవకాశం ఉంటుందన్నారు. ఆనాడు కాంగ్రెస్ హయాంలో కట్టించిన ఇందిరమ్మ ఇండ్లలో ఉన్నామని తెలిపారు. అనంతరం సింగపురం ఇందిర మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో నియోజకవర్గ అభివృద్ధి ఏమాత్రం జరగలేదన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ ప్రజలే నాకు రాజకీయ భిక్ష పెట్టారని గొప్పలు చెప్పుకుంటున్న కడియం శ్రీహరి తన 30ఏళ్ల రాజకీయ చరిత్రలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఉపముఖ్యమంత్రిగా, ఎంపీగా, ఎమ్మెల్సీగా ఉన్నత పదవులు పొంది నియోజకవర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీ చేయి గుర్తుకు ఓటువేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పోలవేణి నరేష్, మండల నియోజకవర్గ ఇన్‌చార్జి కేసిరెడ్డి లక్ష్మణ్‌రెడ్డి, గడ్డమీది సురేష్, కందకోల్ బాలరాజు, వెంకటేశ్, కేసిరెడ్డి కర్ణాకర్‌రెడ్డి, చంద్రమౌళి, బైరి సత్యనారాయణ, నరేందర్, నీల కర్ణాకర్, వెంకటయ్య, నాగరాజు, బాపురాజు జిల్లానాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చెక్‌పోస్టుల ద్వారా సీజ్‌చేసిన కేసుల విషయమై సమీక్షా సమావేశం



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ జిల్లాకేంద్రంలోని కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య డిస్ట్రిక్ట్ సీజింగ్ కమిటీ సభ్యులతో జిల్లాలో తెలంగాణ శాసనసభ ఎన్నికలు-2023 నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల ద్వారా సీజింగ్, రిలీజ్ చేసిన (సొమ్ము) కేసుల వివరాల గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు సుమారు 2కోట్ల 47లక్షల రూపాయల విలువగల 48కేసులు బుక్ చేశామని, అందులో ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం 47కేసులు పరిష్కరించామన్నారు. మిగతా ఒకటి ఐటీశాఖ పరిధిలో ఉందని తెలిపారు. పదిలక్షలు పైబడిన కేసు వివరాలను ఆదాయపు పన్నుశాఖకు రెఫర్ చేయడం జరుగుతుందన్నారు. పట్టుబడిన సొమ్ము వివరాలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని, తమ పరిధిలో లేని వాటిని సంబంధిత శాఖలకు పంపించాలని సూచించారు. ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం సీజింగ్ కమిటీ రోజువారి నివేదికలను పంపించాలని ఆదేశించారు. సమావేశంలో డీసీపీ పి.సీతారాం, సహాయ ఎన్నికల అధికారిని సుహాసిని, సీజింగ్ కమిటీ సభ్యులు నోడల్ అధికారులు, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీసీవో రాజేందర్‌రెడ్డి, డీటీవో నరసింహారెడ్డి, కలెక్టరేట్ ఏవో రవీందర్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాలు అభివృద్ధి చేస్తా

## -బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి




రఘునాథపల్లి, నవంబరు 2 ప్రభాతవార్త : ప్రజలను తనను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాలు అభివృద్ధి చేసి చూపిస్తానని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. గురువారం మండలంలోని రామన్నగూడెం, కోడూరు, కన్నయ్యపల్లి, గబ్బెట, కంచనపల్లి, మల్లంపల్లి, శివాజీనగర్ గ్రామాలలో ముఖ్య కార్యకర్తలు సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ ఊరికనే ఇచ్చిందా అని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ సకల జనులతో కలిసి కేసీఆర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు ఆనాడు ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు, ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇవ్వాల్సి వచ్చిందన్నది ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత ప్రాంతాల్లో వ్యవసాయానికి ఉచిత కరెంటు, రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మీ లాంటి పథకాలు అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే గ్రామాల్లో కారుచీకట్లు కమ్ముకుంటాయని అన్నారు. గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ప్రజలు తనను ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించి గెలిపిస్తే నిజాయితీగా పనిచేసి చూపిస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు మారజోడు రాంబాబు, నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్రోళ్లకుమార్, జడ్పీటీసీ బొల్లం అజయ్, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోకల శివకుమార్, మండల అధ్యక్షులు వారాల రమేష్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్, మహిళా ఇన్‌చార్జి మడ్లపల్లి సునీత, మండల మహిళ అధ్యక్షురాలు తిప్పారపు మమత, మల్కాపురం లక్ష్మయ్య, నామాల బుచ్చయ్య, చెంచు రమేష్, లోనె శ్రావణ్, దుబ్బాక హరీష్, రంగు అంజయ్య, రంజాన్, శివప్రసాద్, బిర్రు మధు, తిప్పారపు రమ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



తరిగొప్పుల, నవంబరు 2 ప్రభాతవార్త : రైతులు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కోఆపరేటీవ్ అసిస్టెంట్ రిజిస్ట్రర్ ఎండి.ముజామిల్ అన్నారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని బొత్తలపర్రె, అంకుషాపూర్, సోలిపూర్, తరిగొప్పులలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు గురువారం ప్రారంభించిన అనంతరం ముజామిల్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారుల చేతిలో మోసపోకుండా నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలని కోరారు. వానాకాలం 2023-24సంవత్సరం ధరల ప్రకారం వరి ఏగ్రేడ్ రకం ధాన్యంకు మద్దతు ధర రూ.2203, సాధారణ రకం రూ.2183 ధర లభిస్తుందని, రైతులు తమ ధాన్యం విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ తాలు, చెత్తలేకుండా కొనుగోలు కేంద్రాలలో విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో పాక్స్ సీఈవో కొన్నె వెంకటయ్య, ఏఈవోలుజయశ్రీ, రేష్మ, ఫీల్డ్ స్టాఫ్, ప్రజ్ఞాపురం మల్లయ్య, వేముల శివకుమార్, హమాలీలు, రైతులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి షాక్..!

## -తిమ్మాపూర్ గ్రామంలో కాంగ్రెస్‌లోకి వార్డుసభ్యులు



జఫర్‌గడ్, నవంబరు 2 ప్రభాతవార్త : మండలంలోని తిమ్మాపూరం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన ముగ్గురు వార్డుసభ్యులు గొలుసుల సుధారాజు, గోనె హరిత హరికృష్ణ, పులి నవ్య రాజు గ్రామశాఖ ఉపాధ్యక్షుడు పులిశోభన్, మండల బీఆర్ఎస్‌వీ అధ్యక్షులు కొడిమాల సురేష్ రాధిక, గ్రామశాఖ మాజీ అధ్యక్షులు ఎర్ర రాజు, శోభ పులిసుమన్ సదయ్య, పులినర్సయ్య, కొమురయ్య, గాదరి జానీ, రాములు, సదను చింటు,నర్సయ్య, యాదయ్య, నరేష్, సోమయ్య, పెంటయ్య, నర్సయ్య, యేషబ్ దయాకర్, అశోక్ కోడిమాల శేఖరు రజిత ముస్కు నవీన్, ముస్కు కొమురయ్యయ, బక్కం రామచంద్రం, నంచర్ల బ్రహ్మచారి, పెంతల కుమార్ రాజు, స్వరూప కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గోనె వెంకన్న ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మండలంలోని తిమ్మాపూరం గ్రామంలో గడప గడపకు ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను వివరించారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కాంగ్రెస్ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు. అనంతరం ఇందిర మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో నియోజక వర్గ అభివృద్ధి ఏమాత్రం జరగలేద న్నారు. స్టేషన్‌ఘ న్‌పూర్ ప్రజలే నాకు రాజకీయ భిక్ష పెట్టారని గొప్పలు చెప్పుకుం టున్న కడియం శ్రీహరి తన 30ఏళ్ల రాజకీయ చరిత్రలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఉపముఖ్యమంత్రిగా, ఎంపీగా, ఎమ్మెల్సీ గా ఉన్నత పదవులు పొంది నియోజకవర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిక

బచ్చన్నపేట, నవంబరు 2 ప్రభాతవార్త :



మండలంలోని లింగంపల్లి గ్రామంలో వివిధ పార్టీల నుంచి గురువారం ముప్పైమంది కాంగ్రెస్‌పార్టీలో చేరారు. జనగామ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో గ్రామానికిచెందిన అన్నెబోయిన యాదగిరి, నరహరి, బొల్లు నరసింహులు, బొల్లు రమేష్, కర్రె ప్రవీణ్, కర్రె భ్యార్, మల్లారెడ్డి, నవీన్, ఆరుముల కిష్టయ్య, ఆరుముల రమేష్, తాడూరు శ్రీను, చొప్పరి కనకయ్య, మల్లేశం, పొన్నాల యాదయ్య, సింగారం లింగం, మల్లయ్య, గందాల కనకయ్య, మల్ల కుమార్, శివరాములు, తరిగొప్పుల నవీన్‌కుమార్, కనకయ్య, చొప్పరి, మొద్దురాజు తదితరులు చేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్‌నాయకులు జంగిటి విద్యానాథ్, ఆరుగొండ వరశరాములు, కుందెన మల్లేశం, కన్నెబోయిన చిన్నసత్తయ్య, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

# వేల్పుల కొమురయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే

చిల్పూర్, నవంబరు 2 ప్రభాతవార్త : చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ చిల్పూర్ మండల ఉపాధ్యక్షులు వేల్పుల గట్టయ్య తండ్రి కొమురయ్య దశదిన కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళుర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో చిల్పూర్ గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, మార్కెట్ డైరెక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయం లేకుండా అందించాలి

రఘునాథపల్లి, నవంబరు 2 ప్రభాతవార్త : అందరూ కలిసి సమన్వయంతో పనిచేసి విద్యుత్‌ను అంతరాయం లేకుండా ప్రజలకు నిరంతరాయంగా అందించేందుకు కృషి చేయాలని ఎస్ఈ వేణుమాధవ్ అన్నారు. గురువారం రఘునాథపల్లి సబ్‌డివిజన్ పరిధిలో సీఎండి గోపాలరావు ఆదేశాల మేరకు విద్యుత్ ఉద్యోగులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు విద్యుత్ నిరంతరాయంగా అందించేందుకు ఉద్యోగులు పరస్పరం సహకారంతో పనిచేయాలని అన్నారు.విద్యుత్ ఉద్యోగుల కృషి ఫలితంగా ట్రాన్స్‌ఫార్మర్ల ఫెయిల్యూర్స్ తగ్గాయని అన్నారు. విద్యుత్ బకాయిలు సకాలంలో వసూలు చేసి సంస్థ అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఏవో జయరాజ్, డీఈ ఆపరేషన్స్ జనగామ లక్ష్మీనారాయణరెడ్డి, ఏడీఈ టెక్నికల్ తిలక్, ఏడీఈ ఆపరేషన్స్ రఘునాథపల్లి మనోహర్‌రెడ్డి, ఏఏవో హనుమంతు, ఏఈ రాహుల్, సబ్ ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## నేటి నుంచి ప్రారంభం కానున్న నామినేషన్ల స్వీకరణ

- రిటర్నింగ్ కార్యాలయం తనిఖీచేసిన కలెక్టర్

- ఏర్పాట్లుపూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశం

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



శాసనసభ ఎన్నికలు-2023 నేపథ్యంలో నేడు(శుక్రవారం) నుంచి ప్రారంభం కానున్న నామినేషన్ల స్వీకరణ కార్యక్రమానికి రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. గురువారం డీసీపీ పి.సీతారాం తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి శివలింగయ్య జనగామ ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన జనగామ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను, నామినేషన్ ఫారాలు, అభ్యర్థులు తప్పనిసరిగా సమర్పించాల్సిన ధ్రువపత్రాలు, ఎన్నికల నిబంధనల ప్రకారం రిటర్నింగ్ అధికారి పాటించవలసిన నియమ నిబంధనలు, హెల్ప్‌డెస్క్, ఆన్‌లైన్ నామినేషన్ల స్వీకరణ వివరాలు, తదితర అంశాలపై రిటర్నింగ్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడుతూ వివిధ అంశాలపై వారికి సూచనలు, సలహాలు ఇచ్చారు. నామినేషన్లపై నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి అన్ని విషయాలను వివరించింది లేనిది అడిగి తెలుసుకున్నారు. అంతేగాకుండా నామినేషన్ వేసేందుకు వచ్చిన అభ్యర్థులు, ప్రతిపాదకులు, ఇతరులకోసం సౌకర్యాలు తాగునీరు, కుర్చీలు, టెంట్ ఇతర ఏర్పాట్లను చేయాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా నామినేషన్లను స్వీకరించాలని, అభ్యర్థులు నామినేషన్లు సమర్పించే సమయంలో వారికి ఏదైనా సందేహాలు తలెత్తిప వాటిని నివృత్తి చేయడంతోపాటు ఎలాంటి పొరపాట్లు లేకుండా నామినేషన్లు సమర్పించే విధంగా సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఆర్ఓ గదితోపాటు హెల్ప్‌డెస్క్ సమావేశం గది, సహాయ ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ గదిని, రికార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీచేశారు. ఆయన వెంట జనగామ రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణతోపాటు ఎన్నికల నోడల్ ఆఫీసర్లు, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఇస్మాయిల్, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీపీవో వినోద్‌కుమార్, తహసీల్దార్, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేటలో కాంగ్రెస్ జెండా ఎగురుతుంది

*ప్రభాతవార్త నవంబర్ 2 ప్రభాతవార్త:*

రానున్న ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గంపై కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె ఆర్ నాగరాజు ధీమా వ్యక్తం చేశాడు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం హసన్‌పర్తి మండల కేంద్రంలో వాకర్స్ ని.షటిల్ ప్లేయర్స్ నీ.ఆయన కలుసేకొని ఈసారి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. యువతకు ఉద్యోగాలు రావాలన్న. వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలో భూ కబ్జాలు ఆగాలన్నా గల్లీ నాయకుల పెత్తందారి అహం పోవాలన్నా రాష్ట్రంలో నిర్దిష్టమైన అభివృద్ధి జరగాలన్న కాంగ్రెస్ పార్టీని అధికారంలో కి తీసుకురావాలని ఆయన కోరారు. పెద్ద చెరువు కట్టపై హసన్ రప్తి వాకర్స్ తో ప్రత్యేకంగా మాట్లాడిన నాగరాజు చెరువు సమీపంలో జరిగిన కబ్జాలను ఆరా తీశాడు. వాకర్స్ ప్రెసిడెంట్ ఆకుతోట రమేష్ కట్టపై ఓపెన్ జిమ్మును ఏర్పాటు ఆవశ్యకతను తెలియజేశారు. నాగరాజు వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు 66వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు కనపర్తి కిరణ్ జన్ను రవీందర్. అరెల్లి వెంకటస్వామి, బస్సు కోరి శ్రీనివాస్, దూడల ప్రకాష్, గొర్రె కిరణ్, రమేష్, స్థానిక రైతులు ఉన్నారు.

# అభివృద్ధిని చూసి మరో సారి గెలిపించాలి

### పట్టణంలో ఎంఎల్ఏ గండ్ర ప్రచారం

*భూపాలపల్లి, నవంబర్02, ప్రభాతవార్త*

భూపాలపల్లి నియోజక వర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేసి గెలిపించాలని ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి ఓటర్లను కోరారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 18, 19వ వార్డులైన ఎల్‌బి నగర్, రెడ్డి కాలనీలో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారంకు వచ్చిన గండ్ర వెంకటరమణారెడ్డికి మహిళలు అఖండ స్వాగతం పలికి మంగళహారతులతో ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ చిన్న గ్రామంగా ఉన్న భూపాలపల్లిని నియోజక వర్గంగా, మున్సిపాలిటిగా, జిల్లా కేంద్రంగా అభివృద్ధి చేయటం జరిగిందని, పట్టణంను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనించుటకు శక్తి వంచన లేకుండా పనిచేశామన్నారు. వార్డుల్లో నీటి సమస్యతో పాటు డ్రైనేజీ పనులను చేపట్టడం జరిగిందని, పనులు చేసిన కనుక ఓటు అడిగే హక్కు తనకే ఉందని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో భూపాలపల్లి జిల్లా అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉందని వెల్లడించారు. ప్రచారంకు వచ్చే కొంత మంది నాయకులు తనను తిట్టడం కోసం మాత్రమే



వస్తున్నారని వారి మాయ మాటలు నమ్మి మోసపోరాదని, నిరంతరం ప్రజల మధ్య ఉండి సేవ చేసే నాకు మరో మారు ఓటు వేసి గెలిపించాలని కోరారు. లోక కళ్యాణం కోసం భూపాలపల్లి పట్టణంలో గుడి నిర్మిస్తే కొందరు రాజకీయం చేస్తున్నారని, నేను సవాల్ చేస్తున్నా గడచిన 15 ఏళ్లలో ఒక్కరి నుండి ఒక్క రూపాయి తీసుకున్నా రాజకీయాల నుండి తప్పుకుంటా అన్నారు. నేను చేస్తున్న వ్యాపారంతో వచ్చే డబ్బుతో ప్రజల కోసం ఖర్చు చేయటం జరుగుతుందని, జీఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా ఎంతో మంది పేద, మధ్య తరగతి కుటుంబాలకు తమ వంతు సహకారం చేస్తున్నామని వెల్లడించారు. నాకు దొంగ ఏడుపులు రావని, జిల్లా ఏర్పడిన అనంతరం ప్రజల సౌకర్యం కోసం అన్ని కార్యాలయాలను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావటం జరిగిందని అన్నారు. నాలుగు దిక్కులా స్మశాన వాటికలను ఏర్పాటు చేసి స్వంతంగా వాహనంను ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. భూపాలపల్లికి తలమానికంగా ఉన్న సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగా రెండు వేల క్వార్టర్స్ నిర్మాణం చేపట్టి కార్మిక కుటుంబాలకు అందజేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. డిస్మిస్ అయిన కార్మికులకు తిరిగి ఉద్యోగాలను ఇప్పించానని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందే విధంగా చర్యలు తీసుకున్నామని, సీఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను అందించామని గండ్ర వెంకటరమణారెడ్డి వివరించారు. కార్యక్రమంలో భాగంగా పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, పలు వార్డులకు చెందిన నాయకులు, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

## కేసిఆర్ కుటుంబం కోసం, బిజేపి ప్రజలకోసం పనిచేస్తుంది : ఈటేల రాజేందర్

*నర్సింహులపేట, నవంబర్ 2, ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి కేసిఆర్ తన కుటుంబం కోసం పనిచేస్తున్నాడని,బిజేపి పార్టీ మాత్రం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని హుజురాబాద్ ఎమ్మెల్యే,బిజేపి పార్టీ చేరికల కమిటీ చైర్మెన్ ఈటేల రాజేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బిజేపి పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జనగర్జన సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలంగాణ ఉద్యమంలో ఈప్రాంతమైన మానుకోట గడ్డ పోరాటాలు మర్చిపోలేనివన్నారు. నాడు ఆంధ్రపాలకులతో తెలంగాణ అన్యాయం జరుగుతుందని సబ్బండ వర్గాల ప్రజల తెలంగాణ పోరాటాల ఫలితంగా తెచ్చుకున్న తెలంగాణలో కేవలం కేసిఆర్ కుటుంబమే అభివృద్ధి చెందుతుందని,తెలంగాణ మాత్రం అబివృద్ధి చెందలేదన్నారు.తెలంగాణలో యువతకు భవిష్యత్ లేకుండా ముఖ్యమంత్రి



కేసిఆర్ పాలన కొనసాగిస్తున్నారన్నారు.రాబోవు ఎన్నికల్లో కాంగ్రేస్,బిఆర్ఎస్ పార్టీల మాటలు నమ్మకండా బిజేపి అభ్యర్ధిని గెలిపించుకోవాలని కోరారు.డోర్నకల్‌లో కుటుంబ పాలనను అంతమొందించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రామచందర్‌రావు, నాయకులు చీకటి మహేష్,పూర్ణచందర్,మండల అధ్యక్షులు సురేష్,నాయకులు సందీఫ్,సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపి నాయకుల ఇంటింటి ప్రచారం

*భూపాలపల్లి, నవంబర్02, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అర్బన్ అధ్యక్షులు సామల మదుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని పలు వార్డులలో బీజేపీ నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మదుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సింగరేణి, జెన్‌కో కుటుంబాల నిరుద్యోగ యువత కోసం మైనింగ్, ఇంజనీరింగ్ కాలేజిని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని, పేద విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు వైద్య సదూపాయం కల్పించుటకు తమ పార్టీ చర్యలు తీసుకుంటుందని అన్నారు. రోడ్డు ప్రమాదంలో లారీల మూలంగా పలువురు



చనిపోతున్నందున రేగొండ మండల కేంద్రంలో ప్రమాదాల నివారణకు ప్రత్యేకంగా చెక్‌పోస్టు ఏర్పాటు చేస్తామని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పేద వారికి అందేవిధంగా చర్యలు తీసుకుంటామని, భూపాలపల్లి నియోజక వర్గం అభివృద్ధి చెందాలంటే కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అద్యక్షుడు దొంగల రాజేందర్, మహిళా మోర్చా జిల్లా అద్యక్షురాలు వేశాల సత్యవతి, నాయకులు బట్టు రవి, ఉనుకొండ రామక్రిష్ణ, మందల రఘునాధరెడ్డి, దొంగల కుమార్, ఇచ్చంతల విష్ణ, తుమ్మేటి రాంరెడ్డి, జోడు కృష్ణ, కోరే సుధాకర్, గోగుల శ్రీనివాస్, రవినాయక్, శ్రీనివాస్, నారాయణ, మామిడి పవన్, ఊరేటి మునేందర్‌రెడ్డి, చీర్ల అశోక్‌రెడ్డి, పడగంటి పురుషోత్తం, భూక్య భాగ్య, బూర పద్మ, రేగూరి సురేష్, బోరం రాజయ్య, వీరబాబు, నాంపల్లి కుమార్, ఓరుగంటి భగవాన్, బుర్ర సాయిగౌడ్, బానోత్ వెంకట్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ఒవైసి కూడపలుక్కొని మైనార్టీలకు ద్రోహం చేశారు

ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్

కెసిఆర్ మజ్లీస్ అదినేత వైవసీ ఇద్దరు కలిసి తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీలకు తీరని ద్రోహం చేశారని జిల్లా మైనార్టీ సెల్ అద్యక్షుడు యండి ఖలీల్అహ్మద్ అరోపించాడు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా అద్యక్షుడు భరత్చందర్రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ కర్నాటకలో ఇచ్చిన 5హామీలలో 4అమలు జరుగు తుండగా నిరుద్యోగులకు సంబందించి లెక్కలు తీస్తున్నారని అది కూడాఅమలు చేస్తామని తాము ఇచ్చిన హామీలు అమలు జరుతున్నాయో లేదోఅనేది కర్నాటకకు చెందినవారి అదార్కారు నెంబరును గుగూల్లులో చర్చిచేస్తేవారి డబ్బులు పడిన విషయం తెలస్తుందని ఎవ్వరైనా వెళ్లి తెలసుకోవచ్చునని కాంగ్రెస్ అమలుచేసే హామీలనే ఇస్తుందని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం కాయం తాము ఇచ్చిన 5గ్యారంటీలు అమలు జరగటం గ్యారంటిఅని తెలిపారు. ఇక ముస్టింలకు మైనార్టీలకు రిజర్వేషన్లపెంపు వక్స్ భూముల అక్రమణను నియంత్రించడంలోనూ ,మైనార్టీ అబివృద్ధి సంక్షేమానికి బడ్జెట్ కేటాయించడంలోనూ, ఇద్దరు



మిత్రులు ( కెసిఆర్ ,ఓవైసీ) అన్యాయం చేశారని అన్నారు. 4శాతంగా ఉన్నముస్లీం రిజర్వేషన్ 12శాతానికి పెంచుతామని కెసిఆర్ ఇచ్చిన హామీ బుట్టదాఖలైందని ఇదికేంద్రం చేతులో ఉంటుందని 50శాతం మించి రిజర్వేషన్ ఇవ్వరాదని కోర్టులు చెప్పిన విషయంను గుర్తుచేస్తూ ముస్లీంలను దగా చేశాడని అరోపించాడు. రాజకీయాలలో కూడా మోసం చేశాడని రాజ్యసభకుఅవకాశం ఇవ్వలేదు. ఒక్క యూనివర్శిటికి కూడా విసిని చెయ్యలేదు మైనార్టీ కార్పోరేషన్ నుంచి రుణాలుఅందటంలేదు. లక్షా 53వేలమంది ముస్టీం నిరుద్యోగులు దరఖాస్తు చేసుకుంటే నిదులు లేవని తిరష్కరించారు, 2015=2016తర్వాత అసలు దరఖాస్తులను కూడా తీసుకోలేదు. వక్స్ భూములు 75శాతం

[illegible]

గుర్తై, అన్యాక్రాంతమైనాయి, వక్స్ బోర్డురికార్డులగది కి 2017లో తాళం వేస్తే ,ఇప్పటికి తెరవలేదు దీనివల్ల న్యాయవివాదాలున్న భూములను కోల్పోవాల్సి వస్తుందని . ఈ భూములను కాపాడటానికి కెసిఆర్కు ఎలాంటి శ్రద్ధ లేదు. మైనార్టీ కాలేజీలు మూయించాడు. విద్యార్థులకు ఫీజు రియంబర్సు మెంటు లేదు. బిఆర్ఎస్ 9ఏండ్ల బడ్జెట్లో 11,230 కోట్లను మాత్రమే మైనార్టీ సంక్షేమానికి కేటాయించారని ఇందులో 35 శాతం నిదులను (8581కోట్లను) జీతాలకు ఇతర పరిపాలనా ఖర్చులకు వినియోగించారు మిగిలు వాటితో మైనార్టీలఅబివృద్ధి ,సంక్షేమం ఎలా సాద్యమని ప్రశ్నించాడు. మైనార్టీలను కలిసి మోసం చేస్తున్న కెసిఆర్ ఒవైసీలకు మైనార్టీలు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని, బిజెపి ఒవైసి కెసిఆర్ ముగ్గురు ఒక్కటేనని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్ది డాక్టర్ మురళీనాయక్ జిల్లా అదికారప్రతినిది చుక్కల ఉదయ్చందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్లోకి వలసల జోరు

ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్

కాంగ్రెస్పార్టీలోకి వివిద పార్టీలనుండి బారిగా చేరికలు కొనసాగుతున్నవి ఎక్కువగా బిఅర్ఎస్కు రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరుతున్నారు, మహబూబాబాద్ మున్సి పాల్టీ మండలం ,గూడూరు మండలం నెల్లికుదురు కేసముద్రం ఇనుగుర్తి మండలాలనుండి ఈ



చేరికలు బారిగానే ఉన్నవి .మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు భరత్చందర్ రెడ్డి మానుకోట కాంగ్రెసనఅభ్యర్ది డాక్టర్ మురళీనాయక్ సమక్షంలో చేరగా పార్టీలో చేరినవారికి కండువాలు కప్పి సాదరంగా అహ్వానం పలికి పార్టీలో చేర్చుకున్నారు. డాక్టర్ మురళీనాయక్కు కూడా నియోజకవర్గంపై



గట్టిపట్టుఉండటం ఇదే సమయంలో డాక్టరుగా మంచి గుర్తింపు ఉండటంతో ఊహించని రీతిలో ఈ చేరకలు సాగుతున్నవి. మహబూబాబాద్ మున్సి పార్టీలో బిఅర్ఎస్ పార్టీలో కీలక నేత ఎడ్లరమేష్ అ పార్టీకి రాజీనామా చేసి 300వందల మందితో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీకౌన్సి లర్ లక్ష్మి బిఅర్ఎస్కురాజీనామా చేసి తన అచురులతో కాంగ్రెస్లో చేరారు. మహబూబాబాద్ మండలంలోని జామండ్లపెల్లి కంబాలపల్లి గ్రామాలలోని బిఅర్ఎస్ కార్యకర్తలు నాయకులు అపార్టీని వదిలి వందలాది మంది కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. ఇదే మండలంలోని బొద్దుగొండ తండాలో బిఅర్ఎస్కు రాజీనామా చేసి కాంగ్రెస్అభ్యర్ది డాక్టర్ మురళీనాయక్ సమక్షంలో చేరారు. ఈ పార్టీలో చేరినవారిలో



కోమలత, కొంపెల్లి రాజు, పులిగల్లశ్రీనివాస్ ,కొంపెల్లి మల్లేష్, నరాలరంజింత్, అవులనరేష్, జక్కులవెంకన్న, పులిగిల్లమధు, నాగరబోయిన మహేష్, బొడ్డుపల్లిఎల్లమ్మల అద్వర్యంలో 100కుటుంబాలు కాంగ్రెస్లో చేరారు. నెల్లికుదురు మండలం నుండి వివిద పార్టీల నుండి కూడా బారి చేరికలు సాగాయి నెల్లి కుదురు ఉపసర్పంచ్ గుండ్లపల్లి యాకన్న ,పస్ట్ వార్డు, 2వ వార్డు సభ్యులు తోటఅరుణ, గొట్టిముక్కలఅనసూర్య, కొత్తఅప్పిరెడ్డి, సలుగు హనుమంతు ,వరిపెల్లిఉప్పలయ్య, వెన్నం క్రాంతిరెడ్డి, మంచాలకుమార్, లకాకులకిషన్, గొట్టివ ఖక్కుల మన్మదరెడ్డి, కొత్త యాకూబ్రెడ్డి, గుండ్లపల్లి బిక్షం, కొరుగోప్పులరామానుజం, గుండలపల్లిసత్తయ య్య, కేకొ్కర్ల వెంకన్న, బొవ్మగాని యాకన్న, కోలయల్లయ్యతదితరులు అయా పార్టీలకురాజీనామా చేసి కాంగ్రెస్లో చేరారు.

## కాంగ్రెస్లో చేరిన బిఆర్ఎస్ నాయకుడు ముస్తాఫా

మహబూబాబాద్, ప్రభాతవార్త

మున్సి పాలిటి పరిధిలోని 25వ వార్డు బిఆర్ఎస్పార్టీ అధ్యక్షుడు ముస్తాఫా గురువారం జిల్లా కాంగ్రెస్పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్చందర్రెడ్డి, నియోజకవర్గ అభ్యర్థి మురళినాయక్ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముస్తాఫా మాట్లాడుతూ.. బిఆర్ఎస్పార్టీలో నాయకులకు విలువ లేదని కేవలం డబ్బులు ఇచ్చే వారిపై మమకారం ఎక్కువగా ఉందని ఆరోపించారు. ఎమ్మెల్యే తీరు నచ్చకనే కాంగ్రెస్లో చేరానన్నారు. గత కొద్దిరోజుల క్రితం మైనార్టీ బందు, బిసిబందు, దళితబంధు, గృహలక్ష్మి పథకాలలో ఎమ్మెల్యేకు లావాదేవిలు ఉంటేనే పథకాలు వచ్చాయని ఆరోపించాడు. పార్టీలో గత 10సంవత్సరాల నుండి పనిచేస్తున్నా ఇంతవరకు సరైన గుర్తింపు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్పార్టీ ఆరు ప్రవేశపెట్టిన పథకాలు తెలంగాణ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని నమ్మకం ఉందన్నారు. రాబోయే



ఎన్నికల్లో నియోజకవర్గ అభ్యర్థి మురళినాయక్ గెలుపుకోసం ఆహర్నిశలు కృషిచేస్తానని అన్నారు. నేడు 25వ వార్డుతో పాటు ఇతర వార్డుల నాయకులు, కార్యకర్తలు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు అధ్యక్షుడు జనార్ధన్, పద్మం ప్రవీణ్, దిలీప్, బండి వెంకన్న, సలీం, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

------

## అందరి చూపంతా కాంగ్రెస్ వైపే

మహబూబాబాద్ రూరల్, నవంబర్02, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ చేసిన దోపిడిలను ప్రజలు గమనించారని అందుకే అందరి చూపంతా కాంగ్రెస్పార్టీ వైపు ఉందని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కంబాలపల్లి, బొడగుట్టతండా గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ నుండి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్పార్టీ తెలంగాణ ప్రజల కోరిక మేరకు రాష్ట్రాన్ని ఇస్తే ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పులపాలు చేసిన ఘనత కేసిఆర్కే దక్కిందన్నారు. అంతేగాకుండా రాష్ట్రంలో తిన్న సొమ్మును దేశంలో ఖర్చు చేయ్యాలని



చూస్తున్నారని దీనిని ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రజలు, యువత, మేధావివర్గం ఒకేవైపు ఉన్నారని ఆయన గుర్తుచేశారు. మేడిగడ్డ బాగోతం అందరికి తెలిసిందేనని కారుకు పంచరైందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అత్యధిక మెజార్టీతో రేవంత్రెడ్డినాయకత్వంలో ప్రభంజనం సృష్టించనుందని ధీమా వ్యక్తం చేశారు. మహబూబాబాద్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి మురళినాయక్ గెలుపు ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళినాయక్, జిల్లా కాంగ్రెస్పార్టీ అధ్యక్షుడు భరత్చందర్రెడ్డి, నాయకులు శ్రీనివాస్, సురేష్ పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా ఉమ్మగోని ఐలయ్య



మహబూబాబాద్, నవంబర్2, ప్రభాతవార్త

మహబూబాబాద్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందినసీనియర్ నాయకులు ఉమ్మగోని ఐలయ్యను నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్చందర్రెడ్డి గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. ఏన్నో ఏళ్లుగా కాంగ్రెస్కు సేవలందిస్తూమంచి కార్యకర్తగా పార్టీ నియమాలకు లోబడి పనిచేస్తున్న పార్టీని బలోపేతం చేయడంతో అనేకకృషి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ.. నాపై నమ్మకముంచి ఈ పదవికేటాయించిన జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్చందర్రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మురళినాయక్లకు, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్నేతలు రావుల మల్లేశం, చిర్రగోని సారయ్య, కొమ్మనబోయిన బిక్షం, జానీ, శ్రీనివాస్, ప్రభాకర్, నునావత్ శ్రీనివాస్, భద్రు, పాల్గొన్నారు.

## మానుకోట ఎమ్మెల్యే భూకబ్జాకోరు

### -దాడులకు బెదరం.. పోరాటాలు ఆపం



మహబూబాబాద్, నవంబర్02, ప్రభాతవార్త

మహబూబాబాద్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే భూకబ్జాకోరు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సుంకరి వీరయ్య, జి.నాగయ్యలు ఆరోపించారు. గురువారం పోలీసులు పేదలు వేసుకున్న గుడిసెలను నెలమట్టం చేయగా వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లాకార్యదర్శి సాదుల శ్రీనివాస్ ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధంగాపేదలు తమ హక్కుల సాధనలో భాగంగా ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని నివసిస్తుండగా ఎమ్మెల్యే తన అధికార బలంతో పేదవారిపై దాడులు, దౌర్జన్యాలు చేయిస్తున్నారని మండిపడ్డారు. గుడిసెలు వేసిన పేదలందరికి పట్టాలు ఇచ్చే వరకు సిపిఎం పోరాటం ఆగదని కేసులకు, దాడులకుభయపడేది లేదని స్పష్టం చేశారు. గుడిసెవాసులపై ఇంత కక్ష్యపూరిత దోరణి ఎందుకని ప్రశ్నించారు. ఇప్పటి వరకు గుడిసెవాసులు వేసుకున్న గుడిసెలను 17సార్లు కూల్చివేయించారని విమర్శించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే శంకర్నాయక్, వరంగల్ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్లు తమ వైఖరి మార్చుకొనిపేదల గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య, ఆకుల రాజు, గునిగంటి రాజన్న, శెట్టి వెంకన్న, అలువాల వీరన్న, సీతారాంనాయక్, రాజమౌళి, బానోత్ సీతారాంతదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేయాలి

మహబూబాబాద్ రూరల్, నవంబర్02, ప్రభాతవార్త



రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్పార్టీ గెలుపుకోసం ఆహర్నిశలు కృషిచేయాలని మండలంలోని వి.ఎస్ లక్ష్మిపురం గ్రామపార్టీ అధ్యక్షుడు మీసాల వెంకన్న అన్నారు. గురువారం గ్రామంలో కాంగ్రెస్పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలను ప్రజలకు వివరించారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్పార్టీ గెలుపుకోసం ప్రతి కార్యకర్త యుద్ధసైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మండల అధ్యక్షుడు పుణ్యపుర్తి ఐలయ్య, బుచ్చయ్య, పచ్చిపాల లింగన్న, రామయ్య, పాపయ్య, సత్యనారాయణ, సురేష్, మహేష్, నరేష్, గుండెబోయిన నరేష్,

# పార్టీకోసం పనిచేయనివారే పోయిండ్రు

నెల్లికుదురు,నవంబర్ 2, ప్రభాతవార్త



మండలంలోని మునిగలవీడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో కండువా కప్పుకన్నామని చెప్పెనాయకుడు ఏనాడు బిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా పనిచేయలేదని,నిఖాస్పైన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎవ్వరు పార్టీని వీడలేదని,నఖిలీలు పోవడంతోనే పార్టీ బలంగా ఉందని గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకులు నల్లాని ప్రవీణ్‌రావు, గ్రామపార్టీ అధ్యక్షులు గుగులోతు సూర్యప్రకాష్‌లు తెలిపారు.గురువారం మండల కేంద్రంలో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులతో కలిసి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ....ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీని వీడామని చెప్పుకుంటున్న గ్రామానికి చెందిన నాయకుడు గతంలో సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థికి వ్యతిరేఖంగా పనిచేసి ఓటమి చెందిన విషయాన్ని గుర్తుకు తెచ్చుకోవాలన్నారు.పార్టీకి మోసం చేసెవ్యక్తి పార్టీలో ఉండటానికంటే పోవడమే మేలు జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇసంపెల్లి మంగయ్య,పార్టీ గ్రామ కార్యదర్శి గద్దల యాకయ్య,వార్డు సభ్యులు బైస రమేష్,సుజాత సత్యనారాయణ,విద్యా కమిటీ చైర్మెన్ బాలరాజు, నాయకులు ముఖేష్,వెంకన్న, యాకాంతం, ఉపేందర్,వినోదు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## కార్మికులు సంఘటితంగా ఉద్యమించాలి

పెద్దవంగర, నవంబర్02, ప్రభాతవార్త



కార్మికులు సంఘటితంగా కార్మిక హక్కులకై ఉద్యమించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని అంగన్వాడిల మండల అధ్యక్షురాలు పసుల స్వరూప అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సిఐటియు ఎన్నో పోరాటాలు చేసి సాదించుకున్న హక్కులను వినియోగించుకోవాలన్నారు. ఇంకా సాదించుకోవాల్సిన కార్మిక హక్కులు ఎన్నో ఉన్నాయని కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించి హక్కులను సాదించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న, బొల్లం అశోక్, ఎండి యాకుబ్, జమ్ముల శ్రీనివాస్, కుమారస్వామి, రవి, వీరన్న, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజలను రాజ్యాధికారం బిఎస్‌పి లక్ష్యం : బిఎస్‌పి

నెల్లికుదురు, నవంబర్ 2, ప్రభాతవార్త



భారతదేశంలో హెచ్చు సంఖ్యలో ఉన్న వారికి ప్రాతినిద్యం ఇవ్వడానికి ఎర్పడ్డ పార్టీయే బిఎస్‌పి పార్టీని,నేడు తెలంగాణ రాష్ట్రంలో బహుజలను రాజ్యాధికారం దిశలో తీసుకెళ్ళడమనే ఏకైక లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు పార్టీ రాష్ట్ర దార్ల శివరాజ్,మానుకోట నియోజవర్గ బిఎస్‌పి అభ్యర్ది గుగులోతు శేఖర్‌నాయక్ అన్నారు. గురువారం మండలంలోని జామతండ,తారసింగ్‌బావి తండ,నెల్లికుదురు మండల కేంద్రంతోపాటు ఇనుగుర్తి మండల చిన్ననాగారం గ్రామాల్లో గడుపగడుపకు బిఎస్‌పి పార్టీ మెనిపెస్టో వివరిస్తూ అభ్యర్ది శేకర్‌నాయక్ ఏనుగు గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరుతూ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ఇసంపెల్లి ఉపేందర్,జిల్లా నాయకులు పాల్వాయి బుచ్చి రాములు, జిల్లా కోశాధికారి జింక లక్ష్మన్,జిల్లా సభ్యులు తప్పట్ల చాణిక్య, మహబాద్ అసెంబ్లీ అధ్యక్షులు తోకల నాగరాజు, గూడురు మండల అధ్యక్షులు గుటగుట్ట హేమంత్,అనీల్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో బారీ చేరికలు

ఇనుగుర్తి,నవంబర్ 2, ప్రభాతవార్త

మండలంలోని చిన్నముప్పారం,చిన్ననాగారం గ్రామాలకు చెందిన పలువురు ముఖ్య బిఆర్ఎస్ నాయకులు,కార్యకార్తలు మహబాద్ జిల్లా కేంద్రంలో పార్టీ జిల్లా అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి,ఎమ్మెల్యే అబ్యర్ది డాక్టర్ మురళి నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారిలో చిన్నముప్పారం ఎంపిటీసి కదిరే జగన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు దాసరి ప్రకాష్,అయా గ్రామాల వార్డు సభ్యులు బత్తిని యాదగిరి,చెడుపాక యాకయ్య,గుండ సతీష్,కారుపోతుల సతీష్,దర్శనం నారాయణ,నాయకులు ఎల్లబోయిన శ్రీనివాస్‌లతోపాటు దాదాపుగా 50మందికి పైగా కాంగ్రెస్ తీర్దం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కన్వీనర్ బైరు అశోక్, మండల పార్టీ వర్కింగ్ అధ్యక్షులు పిట్టల నరేష్,గ్రామశాఖ అధ్యక్షులు తమ్మడపల్లి సతీష్,మండల ప్రధన కార్యదర్శి బైరు శ్రీనివాస్‌తోపాటు పలువురు ఉన్నారు.



## శంకర్‌నాయక్ గెలువాలని ప్రత్యేక పూజలు

ఇనుగుర్తి,నవంబర్ 2, ప్రభాతవార్త



మానుకోట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్ది బానోతు శంకర్‌నాయక్ ముచ్చటగా మూడోసారి గెలువాలని మండల కేంద్రంలోని లక్ష్మినర్సింహస్వామి ఆలయంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి,ఎన్నికల ఇంచార్జీ హరీష్‌నాయక్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గురువారం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే సతీమణి సీతామహాలక్ష్మిని డప్పుచప్పుల్లతో పార్టీ శ్రేణులు,ప్రజలు ఘనంగా స్వాగతించారు.అనంతరం గ్రామంలో బిఆర్ఎస్ మెనిపెస్టో కరపత్రాలను గ్రామస్తులకు పంచుతూ,ప్రచార కార్యక్రమం నిర్వహించారు.గ్రామానికి చెందిని కాంగ్రేస్,బిజేపి పార్టీలకు చెందిన వల్లంల మహేందర్,ఇసంపల్లి సతీష్,నర్సింగ లింగయ్య,గట్టిగొర్ల సోమయ్యలకు పార్టీ కుండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న,ఎంపిటీసి పింగిలి రజితశ్రీనివాస్,పార్టీ వర్కింగ్ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి,సర్పంచ్‌లు దార్ల రాంమూర్తి,జాటోతు రామన్న,ఉపసర్పంచ్ దేవేందర్,గ్రామపార్టీ అధ్యక్షులు శ్రీనివాస్,గండు నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆటోబోల్తా .. పలువురికి గాయాలు

జఫర్‌గడ్, నవంబరు 2 ప్రభాతవార్త :

మండలం లోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని కలిసి వస్తుండగా జఫర్‌గడ్ మండలకేంద్రంలో ప్రమాదవశాత్తు ఆటో బోల్తాపడడంతో పలువురికి గాయాలు కావడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. తిమ్మాపూర్ గ్రామానికిచెందిన బీఆర్ఎస్‌కార్యకర్తలు గురువారం ఉదయం స్టేషన్‌ఘన్‌పూర్‌నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరిని హన్మకొండలోని ఆయన నివాసంలో కలవడంకోసం వెళ్లారని ఈ క్రమంలో జఫర్‌గడ్ మండలకేంద్రానికి చేరుకున్న ఆటో హైస్కూల్ వద్ద కోతి అడ్డురావడంతో డ్రైవర్ ఒక్కసారిగా బ్రేక్‌వేయడంతో ఆటోపల్టీ కొట్టి అందులో ప్రయాణిస్తున్న తిమ్మాపూర్ గ్రామానికిచెందిన కొడిమాల రాజు, కూస శీను, ఎలగందల సత్తయ్య తీవ్రంగా గాయపడగా, మిగతా వారు స్వల్పగాయాలతో బయటపడినట్లు స్థానికులు తెలిపారు. గాయపడిన వారిని వరంగల్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించడం జరిగిందని తెలిపారు.

## ఎర్రబెల్లి గెలుపునకు సమన్వయంతో పనిచేయాలి

పెద్దవంగర, నవంబర్02, ప్రభాతవార్త



పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపుకోసం కార్యకర్తలందరు సమన్వయంతో పనిచేయాలని మండలపార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని కొరిపల్లి గ్రామంలో గడపగడపకు బిఆర్ఎస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించిన ఘనత రాష్ట్రంలో సిఎం కేసిఆర్, నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావులకే దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఆలయ చైర్మన్ రాంచంద్రయ్యశర్మ, మండల విద్యార్థిసెల్ అధ్యక్షుడు పానుగోతు ప్రదీప్, శ్రీరాం సుదీర్, శ్రీనివాస్, సంజయ్, రాజు, చారి, సర్పంచ్ గాజుల శోభ, ఎంపిటిసి సబిత, కోఆప్షన్ మెంబర్ ముజీబ్, ఎదునూరి శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మంచినీల్ల నవీన్, చిరంజీవి, వీరారెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర్య ఎమ్మెల్యే అభ్యర్దిగా పోటీచేస్తా : బిసి నాయకులు బిక్షపతి

నెల్లికుదురు,అక్టోబర్ 2, ప్రభాతవార్త



బిసి రాజ్యాధికారమే లక్ష్యంగా తాను బిసి వర్గానికి చెందిన వ్యక్తిగా పాలకూర్తి నియోజకవర్గం నుండి స్వతంత్ర్య ఎమ్మెల్యేగా అభ్యర్దిగా పోటీ చేయడానికి సిద్దమౌతున్నట్లు మండలంలోని మునిగలవీడు గ్రామానికి చెందిన తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న గిరిగాని బిక్షపతి గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాను నియోజకవర్గంలోని బిసిలను ఏకం చేసి,సబ్బండ వర్గాల ప్రజల అశీర్వాధంతో ముందుకు వెళ్తామని అశాభావం వ్యకం చేశారు.

# గూడూరులో ఐకెపి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**గూడూరు, నవంబర్ 2, ప్రభాతవార్త**
ఐకెపి ఆధ్వర్యంలో గూడూరులో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ అశోక్‌కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత మక్క రైతులు ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలతో మక్కలను కొనుగోలు కేంద్రానికి తరలించి కనీస మద్దతు ధరను పొందాలని కోరారు. రైతులు తమ వెంట పట్టాదార్ పాస్‌బుక్, ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్సు ప్రతులను వెంట తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎ రవీందర్, సిసి రమేష్, వసుంధర గ్రామైక్యసంఘం ప్రతినిధులు ఎల్లమ్మ, సునిత, విఓఏ సుజాత పాల్గొన్నారు.

ఎన్నికలకోడ్‌పై అవగాహన
అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమీషన్ అమలు చేస్తున్న ఎన్నికల కోడ్‌కు సంబంధించిన అవగాహన కలిగించే ఫ్లెక్సీని కొనుగోలు కేంద్రం వద్ద తహసిల్దార్ అశోక్‌కుమార్ ఆవిష్కరించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నికల కోడ్‌పై, ఓటు హక్కు వినియోగంపై అవగాహన కలిగించేందుకే కొనుగోలు కేంద్రం వద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కోడ్ ఉల్లంఘనకు సంబంధించిన కార్యక్రమాలు ఏవైనా ఉంటే వెంటనే సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేస్తే 100 నిమిషాల లోపే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# అభివృద్ధిపై ఆత్మ పరిశీలన చేసుకోవాలి



**గూడూరు, నవంబర్ 2, ప్రభాతవార్త**
పదేళ్ల తన పదవికాలంలో గూడూరు మండలంలో జరిగిన అభివృద్ధిపై ఆత్మ పరిశీలన చేసుకోవాలని, మరింత అభివృద్ధి కోసం మరోసారి తనను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మానుకోట ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ కోరారు. మండలంలోని దామరవంచ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపిటిసి దంపతులతో సహా పలువురు బిఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా గురువారం ఆ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమ ంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల వేళ కొత్తబిచ్చగాడు పొద్దెరగడన్నట్లు కొత్తకొత్త నాయకులు మీ ముందుకొస్తారని, అభివృద్ధి ఎవరి వల్ల జరిగిందో గుర్తుంచుకొని ఓటేయ్యాలని, పార్టీ గెలుపు కోసం ఇప్పుడు కష్టపడితే వచ్చే ఐదేళ్లు పార్టీ మీ కొరకు కష్టపడుతుందన్నారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ గెలుపు కోసం అందరు కలిసికట్టుగా పని చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి శంకర్‌నాయక్ బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, వైస్‌ఎంపిపి ఆరె వీరన్న, వెంకటకృష్ణారెడ్డి, సురేందర్, లక్ష్మణ్‌రావు, సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థిగా డా.కాళీప్రసాద్‌రావు



**పరకాల, నవంబర్ 2, ప్రభాతవార్త**
బిజెపి పరకాల నియోజకవర్గ అభ్యర్థి డా.పగడాల కాళీప్రసాద్‌రావు పేరు ఎట్టకేలకు ఖరారైంది. గురువారం ఢిల్లీలో బిజెపి బోర్డు సమావేశం అనంతరం 35 మంది అభ్యర్థుల పేర్లతో మూడవ జాబితా విడుదల చేశారు. దీంట్లో డాక్టర్ కాళీప్రసాద్‌రావుకి చోటు దక్కింది. ఈ స్థానానికి డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్, పోటీ పడగా కాళీప్రసాద్‌రావుకి అవకాశం లభించింది.

**పరకాలలో బిజెపి శ్రేణుల సంబరాలు..**
పరకాల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ కాళీప్రసాద్‌ను ప్రకటించడంతో గురువారం పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో బాణసంచ కాల్చి, స్వీట్లు పంపిణి చేసుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో బిజెపి పార్టీ బీసీ ముఖ్యమంత్రిని ప్రకటించడంతో తెలంగాణ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజలందరు ముక్తకంఠంతో రాష్ట్రంలో బిజెపి పార్టీని గెలిపించాలని కృషి చేస్తున్నారు. అందులో భాగంగా పరకాల నియోజకవర్గంలో సైతం బీసీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీప్రసాద్ పేరు ప్రకటించడంతో పరకాల బహుజనులందరు ఎమ్మెల్యేగా బీసీ అభ్యర్థి డాక్టర్ కాళీప్రసాద్‌ను గెలిపించేందుకు సిద్ధమయ్యారని రాభోయే ఎన్నికల్లో పరకాలలో గెలిచేది బిజెపి పార్టీ అని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, కుక్కల విజయ్, ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నరేష్, మోర్చాల అధ్యక్షులు గోనెల నరసింహా, ఆకుల రాంబాబు, పాలకుర్తి ప్రతాప్, నాయకులు ధర్నా నారాయణదాసు, దుబాసి వెంకటస్వామి, బూత్ అధ్యక్షులు దాసరి వెంకటేశ్వర్లు, పిట్ట కిషోర్, ముత్యాల దేవేందర్, బలభద్ర రాజు, ఒంటేరు వీరేష్, పుల్లల్ల కృపేందర్‌రెడ్డి, చెరిపల్లి సునీల్, చెక్క నాగరాజు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ అసెంబ్లీని వరించేది ఎవ్వరూ?

**ప్రభాతవార్త నవంబర్ 2 ప్రభాతవార్త:**
మండలంలో వివిధ పార్టీల ప్రచారాలు జోరుగా సాగుతున్న క్రమంలో ఓటర్ మహాశయులు అభ్యర్థుల ప్రచారాల ధోరణిలో అన్వేషణ చేస్తున్నారు. మండలంలో 19 గ్రామ పంచాయతీలు ఉండగా దాదాపు 20 నుండి 22 వేల వరకు ఓటర్లు ఉన్నప్పటికీ ఓటరు మహాశయులను ఆకర్షించే పనిలో వివిధ పార్టీలు విస్తృతంగా ప్రచారం మొదలు పెట్టారు. మండలంలో అధిక శాతం ఓట్లు ఉన్న గ్రామాల వైపు అభ్యర్థులు ప్రజలు ఎంపిక పనిలో ఉన్నారు. ప్రజలు ఓటర్లు తెలిసినప్పటికీ కాంగ్రెస్ టిఆర్ఎస్ వాటిలో గట్టి పోటీ ఉంటుందని బిజెపి కొద్దిగా పుంజ కున్నప్పటికీ ఎక్కువ ప్రభావం బిజెపి అభిమానులు ఉన్నప్పటికీ సరైన అభ్యర్థి కోసం బిజెపి పార్టీ వెతుకుతున్నట్లు చర్చించు కుంటున్నారు. సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న కుమారుడు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి రాష్ట్ర కార్యవర్గ సభ్యులైన వృక్ష ప్రసాదు దాత జన్నపరెడ్డి సురేందర్ రెడ్డి టికెట్లను ఆశిస్తున్న క్రమంలో సువ్వానేనా అన్నట్లుగా బిజెపి పార్టీ అధిష్టానం తీసుకొన్న నిర్ణయానికి కట్టుబడి ఉంటామని అలాగే కాంగ్రెస్ అభ్యర్థి అయిన పొన్నం ప్రభాకర్ కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు కాగా తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంటులో గట్టిగా వాదనా చేసిన ధీమతో ఇచ్చింది మేమే తెచ్చింది మేమే అనే ధీమాతో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలలో గుర్తుచేస్తూ సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ లతో ప్రజల వైపు ఓటర్లను ఆకర్షిస్తున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలియచేస్తున్నారు. హుస్నాబాద్ టిఆర్ఎస్ అభ్యర్థి ఒడితల సతీష్ కుమార్ తెలంగాణ రాష్ట్రం కోసం అశేషంగా కృషి చేసి పోరాటం చేసి తెలంగాణ సాధించుకున్నాక హుస్నాబాద్ గడ్డపై రెండు పర్యాయాలు పది సంవత్సరాలలో పలు ఎన్నుకోవాలని ప్రజలు ఆశిస్తున్నారట్లు అభివృద్ధి దిశగా ఎది ఆశించకుండా డబ్బు మద్యము వైపు వెళ్లకుండా నైపుణ్యం ఉన్న వారిని ఎన్నుకుంటున్నట్లు వారు తెలిపారు.




## ఎన్టీవిఎస్‌కు ఎన్నికల ప్రచార భాధ్యతలు



**గూడూరు, నవంబర్ 2, ప్రభాతవార్త**
నవ తెలంగాణ విద్యార్థి సంఘం (ఎన్‌టివిఎస్) రాష్ట్ర నాయకులకు బిఆర్ఎస్ ఎన్నికల ప్రచార భాధ్యతలు అప్పగించినట్లు ఎన్టీవిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బానోతు రామన్ననాయక్ తెలిపారు. ఈమేరకు హైదరాబాద్‌లో రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్‌రావు మాజీ ఎంపి సీతారాంనాయక్‌తో కలిసి తన నివాసగృహంలో గురువారం ఎన్టీవిఎస్ నాయకులను సమావేశ పరచి ఈ విషయం వెల్లడించినట్లు తెలిపారు. మంత్రి అప్పగించిన భాధ్యతల మేరకు మానుకోట పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకోసం తాము ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. మొత్తం ఐదు బృందాలుగా ఎన్టీవిఎస్ నాయకులు పని చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీవిఎస్ రాష్ట్ర భాధ్యులు చందులాల్, రవీందర్‌జి, రామ్‌నాయక్, దేవేందర్, అశోక్, పరమేష్‌లతో పాటు ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు పలువురు పాల్గొన్నట్లు రామన్ననాయక్ తెలిపారు.

## మృతుడి కుటుంబానికి సాయం

**గంగారం, నవంబర్ 2, ప్రభాతవార్త**
మండలంలోని కామారం గ్రామంలో విద్యుద్ఘాతానికి గురై మృతి చెందిన పెనుక శంకర్‌రావు కుటుంబ సభ్యులను రాష్ట్ర రెడ్‌కో చైర్మన్ సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు రూ.20 వేల ఆర్థికసాయమందించారు. శంకర్‌రావు కుటుంబానికి బిఆర్ఎస్‌పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈసం కాంతారావు, ఉపసర్పంచ్ మాణిక్యరావు, ఈసం రామారావు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆదరించి ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

**అందుబాటులో ఉండి సేవ చేస్తా**

**ఎన్నికల ప్రచారంలో పొన్నం పభాకర్**

**ప్రభాతవార్త నవంబర్ 2 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని గుంటూరు పల్లితిమ్మాపూర్ కేశవపూర్ ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా అని హుస్నాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం ఎలుకతుర్తి మండలంలోని గుంటూరు పల్లి, తిమ్మాపూర్, కేశవాపూర్, బావుపేట గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పార్లమెంట్ సాక్షిగా గొంతు ఎత్తి కొట్లాడిన వ్యక్తి తాను అని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని అన్నారు. తెలంగాణ ప్రజలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఈసారి ప్రజలంతా అవకాశం ఇచ్చి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపొంచాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల కరెంటు ఫ్రీ గా విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లోమహిళలు ఉచిత ప్రయాణం, మహిళలకు నెలకు 2500 లాంటి సోనియాగాంధీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని అన్నారు. తనను ఆదరించి ఆశీర్వదిస్తే నియోజకవర్గం అంది రంగాలలో అభివృద్ధి చేయడంతో పాటు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, మాజీ అధ్యక్షుడు సంతాజి, అశోక్ రెడ్డి ముప్పు మహేందర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోల్లే పోగు రమేష్ నాయకులు గొర్రె మహేందర్, శీలం అనిల్ గుడెల్లి నవీన్ పాక రమేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకోవాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ ఆదేశానుసారం హనుమకొండ పట్టణ పరిధిలో డాక్టర్లు, సిబ్బంది ద్వారా స్వీప్ ఓటర్ల అవగాహన మరియు ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకునే విధంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్.బి.సాంబశివ రావు తెలిపారు.గురువారం వడ్డేపల్లి పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో ఎన్‌జిఓఎస్ కాలనీ నుండి ప్రోగ్రాం అధికారులు, డాక్టర్లు మరియు సిబ్బందితో కలిసి అవగాహణ ర్యాలీని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు కలిగి ఉండడం,అలాగే ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ నవంబర్ 30వ తేదీన జరిగే శాసన సభ ఎన్నికలలో విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.ఓటు ప్రజా స్వామ్యానికి ప్రాణం పోస్తుంద న్నారు.అన్ని పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో ర్యాలీలు,అలాగే హెల్త్ క్యాంపులు, రక్తదాన శిబిరం నిర్వ హించడం జరుగుతుందని హాజరైన వారికి ఓటు ప్రాధాన్యత గురించి అవగాహన కలిగించడం జరుగు తుంద న్నారు.ఐఎంఏ స్వచ్ఛంధ సంస్థలను జిల్లా స్థాయి ర్యాలీలలో భాగస్వమ్యం చేయడం జరుగుతుందన్నారు.ఈ ర్యాలీ ఎన్‌జీవోఎస్ కాలనీ, బాలయ్య హోటల్ మీదుగా వడ్డేపల్లి వరకు నిర్వహించడం జరిగింది.ఇట్టి అవగాహన ర్యాలీలో జిల్లా అదనపు వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మదన్ మోహన్ రావు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ యాకుబ్ పాషా, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వాణి శ్రీ, డాక్టర్ ఉమా శ్రీ,




వడ్డేపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మాలిక, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, ఆర్‌బిఎస్‌కె మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దుర్గ ప్రసాద్, డిప్యూటీ డెమో ప్రసాద్, సిహెచ్ఓ మాధవ రెడ్డి, వడ్డేపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రం సివో మానస, డిపివో ఎన్‌హెచ్ఎం శ్రీనివాస్, సూపర్ వైసర్ గోవర్ధన్ రెడ్డి, కమలాకర్, పట్టణ ఆరోగ్య కేంద్రం సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలి

## -జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిక్త పట్నాయక్

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

సి-విజిల్ యాప్ ద్వారా పైరుడు తమ దృష్టికి వచ్చిన ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ప్రజలు ఫిర్యాదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సీక్త పట్నాయక్ తెలిపారు.గురువారం కలెక్టర్ కంట్రోల్ రూమ్ సందర్శించారు.టోల్ ఫ్రీ నంబర్ 1950,సి-విజిల్ యాప్ పని తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.రిజిస్ట్రార్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ మభ్యపెట్టేందుకు ఎవరైనా అక్ర మంగా నగదు,మద్యం,ఇతర వస్తువులను



పంపిణీ చేయడం,ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫోటోలు, లైవ్ వీడియోలను సి-విజిల్ యాప్ ద్వారా తీసి పంపాలని తెలిపారు. కలెక్టరేట్ కార్యా లయంలో సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం నుండి సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ చేయడం జరుగుతున్నదని,ఫిర్యాదు చేసిన వారి పేర్లను,సెల్ నెంబర్‌లను గోప్యంగా ఉంచనున్నట్లు తెలిపారు.సి-విజిల్ యాప్‌ను తమ ఫోన్లలలో ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకొని తమ చుట్టుపక్కల జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అప్లోడ్ చేయాలని, సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి,వంద నిమిషాలలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ తెలిపారు.ఇప్పటి వరకు సి-విజిల్ యాప్ ద్వారా 49 కేసులు నమోదు కాగా అందులో 7 సమస్యలు పరిష్కారం అవ్వగా, అందులో 42 డ్రాప్ కేసులు.ఇది ఇలా ఉండగా ఓటర్ వివరాల కోసం 1950 టోల్ ఫ్రీ నంబర్ కాల్ చేసి తమ ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చు అని కలెక్టర్ తెలిపారు.

# దొరల తెలంగాణకు ప్రజల తెలంగాణకు మధ్య ఎన్నికలు

**మొదటి పేజి తరువాయి :**

కాంగ్రెస్ మహిళా సాధికారత సదస్సును నిర్వహించారు. ముందుగా రాహూల్ గాంధీకి స్థానిక ప్రజాప్రతినిధులు శ్రీధర్‌బాబు ఆధ్వ ర్యంలో కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. ఈసందర్భంగా రాహూల్ గాంధీ మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అని తెలిపారు. మహలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.2500 ఇస్తాం అని అన్నారు. గ్యాస్ సిలీండర్ కేవలం రూ.500లకే ఇస్తామని తెలిపారు. కేసిఆర్ దోచుకున్న సొమ్మును మహిళల ఖాతాల్లో వేస్తామన్నారు. తెలంగాణలో లక్షల కోట్ల ప్రజా సొమ్ము దోపిడికి గురయ్యిందని రాహూల్ గాంధీ ఆరోపించారు. ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజేపి, ఎంఐఎం కలిసి పని చేస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర సంపదను దోచుకొని ప్రతి కుటుంబంపై అప్పుల భారాన్ని మోపారన్నారు.





కేసిఆర్ దోచుకున్న సొమ్మును తిరిగి ప్రజల ఖాతాల్లో వేసేలా చూస్తామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేసి ప్రజలకు స్వేచ్ఛా వాయువును అందేలా చూస్తామన్నారు. బిఆర్ఎస్ పాలనలో ప్రతి ఒక్క పౌరుడికి రూ.31,000కి పైగా భారం పడిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితిని కండ్డారా చూడ్డానికే ఇక్కడి వచ్చినట్లు రాహూల్ గాంధీ తెలిపారు. ఇట్టి ప్రాజెక్టుల ద్వారా ఒక్క రైతుకు కూడా ఉపయోగం లేదని విమర్శించారు. ఆరు గ్యారంటీల పథకాలను తెలంగాణలో పక్కాగా అమలు చేసి మారు స్తామని తెలిపారు. సభకు అత్యధిక సంఖ్యలో హాజరయిన మహిళలకు రాహూల్ గాంధీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. అనంతరం మేడిగడ్డ ప్రాజెక్టులో కుంగిపోయిన ఫిల్లర్లను రాహూల్ గాంధీ పరిశీలించారు. అదేవిధంగా ప్రాజెక్టు పరిస్థితిని సంబంధిత ఇంజనీర్లతో అడిగి తెలుసుకున్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన ఏఐసిసి అగ్రనేత రాహూల్ గాంధీ వెంట వెళ్లేందుకు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతి నిధులు, ప్రజలను పోలీసులు అస్సలు అనుమతించ లేదు. దీంతో చేసేదేమీ లేక అంబటిపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున అందరూ ఆందోళనకు దిగారు. ప్రాజెక్టు తోపులాట జరిగింది. దొంగల రాజ్యం, దోపిడి రాజ్యం , పోలీసుల జూలుం నశించాలని కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేశారు. రాహూల్ గాంధీ వెంట సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, టిపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, పెద్దపల్లి, భూపాలపల్లి, రామగుండం తదితర ఎమ్మెల్యే అభ్యర్థులు విజయ రమణా రావు, గండ్ర సత్యనారాయణ రావు, మక్కాన్‌సింగ్, సిరిసిల్ల రాజయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు గుడాల అరుణ-శ్రీనివాస్, బన్సోడ రాణిబాయి-రామారావు, పంతకాని సమ్మయ్య, వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఐత కోమల-రాజిరెడ్డి, అక్బర్ ఖాన్, కోట రాజబాపు, విలాస్ రావు, అంగోతు సుగుణ, ఎలుబాక సుజాత, జాడీ మహేశ్వరి-రమేష్, కుంభం స్వప్న-రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పద్ధతి మార్చుకోకుంటే శిక్ష తప్పదు

## మవోయిస్టు కార్యదర్శి సుధాకర్ పేరిట లేఖ విడుదల

వెంకటాపురం(నూగూరు)నవంబర్02,ప్రభాతవార్త:



ఇటీవలే బారాసా నుండి కాంగ్రెస్‌లో చేరిన బాలసాని కుటుంబానికి చెందిన యవ నాయకుడిని హెచ్చరిస్తు మవో యిస్టు ఏరియా కార్యదర్శి సుధకర్ పేరిట గురువారం నాడు లేఖ విడుదల అయింది అందులో మండల ప్రజల సమస్యలను అడ్డుపెట్టుకోని సెటిల్ మెంట్‌ల పేరుతో అడ్డంగా సంపాది స్తున్నాడు అని తన పనులకోసం అధికారాన్ని అడ్డుపెట్టుకోని ఎవరు ఎక్కువ నగదు ఇస్తే వారివైపు తీర్పులు చెబుతూ ఇప్పుడు బిఆర్ఎస్ ఓటమి చెందుతుంది తెలిసి కాంగ్రెస్‌లోకి మారాడు అని తనకి రాజకీయ పార్టీతో పనిలేదని వీరిలక్ష్యం ప్రజల సమస్యలను క్యాష్ చేసుకోవడమే అని వివాదం లేని చోట వివాదం సృష్టించి డబ్బులు ముట్టచెప్పిన వారి పక్షం ఉంటూ అసలు హక్కుదారులకి అన్యాయం చేస్తున్నాడు అని మండల కేంద్రంలోనే గాక చుట్టుప్రక్కల గ్రామాల్లో ఇలాంటి సమస్యలు ఎన్నో సృష్టించి ఇదేమి న్యాయం అని ప్రశ్నించిన వారిని పోలీసుల అండదండలతో బెదిరింపులకి గురి చేస్తున్నాడు అని ఇసుక మాఫీయా,వ్యక్తిగత ఘర్షనలు ఏసమస్యలు వచ్చిన వీరి కనుసన్నల్లో జరుగుతున్నాయి అని ఇవే కాకుండా తన వద్దకు వచ్చిన మహిళపట్ల అసభ్యంగా ప్రవర్తించడం,లైంగిక దాడులు చేయడం లోంగదీసుకోవడం చేస్తు ఉంటాడు అని ఇటువంటి అక్రమాలు అపకుంటే ప్రజల చేతిలో శిక్ష తప్పదు అని అలాగే మండల కేంద్రంలోని ఏవరు భూఅక్రమనలుకి పాల్పడిన వాటిని వివాదస్పందంగా మార్చిన అతనిలో సల్ప్రయోజనాలకోసం అంటకాగిన వారికి శిక్ష తప్పదు ఆలేఖలో పేర్కొన్నారు.

# ఓటు వజ్రాయుధం లాంటిది

## -డిఎస్పి వెంకటేశ్వరబాబు

మరిపెడ, నవంబర్02, ప్రభాతవార్త



ప్రజలకు ఓటు వజ్రా యుధం లాంటిదని దానిని ప్రశాం తంగా సద్వినియోగం చేసుకో వాలని డిఎస్పి వెంకటేశ్వ రబాబు అన్నారు. గురు వారం మండలంలోని చిల్లంచర్ల, బాబోజిగూడెం, తాళ్లఊకల్ గ్రామాలలో మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజు, సెంట్రల్ ఫోర్స్ బిఎస్ఎఫ్ సిబ్బందితో కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలతోపాటు ప్రజాప్రతినిధులు, సహకరించాలని కోరారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తేసహించేది లేదన్నారు. ఎన్నికల నిబంద నలను దిక్కరిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ కవాతులో మరిపెడ ఎస్సై పవన్‌కుమార్, పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

ప్రభాతవార్త- సుబేదారి:



వరంగల్ పశ్చిమ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం సాయ ంత్రం టిపిసిసి అధ్య క్షులు రేవం త్‌రెడ్డి సమక్షంలో జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, మాజీ కార్పొ రేటర్లు సుంచు అశోక్, అబు బాకర్, కాంటెస్ట్ కార్పొరేటర్లు పద్మ, గోపు సారయ్య, 11వ డివిజన్ అధ్యక్షుడు సృజనకుంట, నాగపూరి పద్మ, కాంటెస్ట్ కార్పొరేటర్, మహమ్మద్ సాజిద్‌పాష, ఉమ్మడి వరంగల్ జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి రామప్ప, అకాడమీ చైర్మన్ చంద్రమౌళిగౌడ్, సాజిద్‌ఖాన్, హెల్పింగ్ హ్యాండ్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్, వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణరెడ్డి, మొహమ్మద్, అజాం, ఎల్లందుల సుభద్ర, సుదబోయిన ఉమ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని రేవంత్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాభోయే రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.